


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 296, పేజీలు - 08


శుక్రవారం, మార్చి 14, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఎస్ఎల్‌బీసీలో కొనసాగుతున్న సహాయక చర్యలు


- ఏడుగురిని గుర్తించేందుకు ప్రయత్నాలు ముమ్మరం

2లో..



## పాతసామాను బయటపడేస్తేనే బీజేపీకి మంచి రోజులు

- రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



2లో..

## 2 లక్షల మందికి నైపుణ్య శిక్షణ

- మైక్రోసాఫ్ట్‌తో ప్రభుత్వం ఒప్పందం



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ యువతకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ వినిపించింది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలకు

2లో..

# నేను ఎవరి ట్రాప్‌లో పడలేదు

## - ఢిల్లీ మీడియా తో రేవంత్ రెడ్డి చిట్ చాట్



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏప్రిల్‌లో మూడు రోజుల పాటు నిర్మహించే ఈ సమ్మిట్‌కు అరవై దేశాల నుండి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.గవర్నర్ ప్రసంగంపై చర్చ జరుగుతున్న సమయంలో కేసీఆర్ రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగే చర్చకు ఆయన హాజరు కావాలని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వచ్చాక నిరుద్యోగాన్ని 8.8 శాతం నుండి 6.1 శాతానికి తగ్గించామని ఆయన తెలిపారు. రాష్ట్రానికి రూ. 2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకు వచ్చామని అన్నారు. పన్ను వసూళ్లలో తెలంగాణ ముందంజలో ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి చిట్చాట్ నిర్వహించారు.

**- నేనెవరో తెలియకుండానే ముఖ్యమంత్రిగా చేశారా?**

గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని ఆయన చెప్పారు వారితో ఫోటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం తనకు లేదని ముఖ్యమంత్రి తెలిపారు. నేను ఎవరో తెలియకుండా తనను పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా చేశారా? అని ప్రశ్నించారు. తాను ఎవరి ట్రాప్‌లో పడనని పేర్కొన్నారు.

**- తమిళనాడు కంటే ముందే మన వద్ద సమావేశం**

లోక్ సభ నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ అనేది దక్షిణాదికి సీట్ల విషయంలో నష్టం చేసేదని అన్నారు. ఈ అంశంపై అఖిల పక్ష సమావేశానికి మల్లు భట్టివిక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీని వేసినట్లు చెప్పారు. తమిళనాడులో సమావేశం కంటే ముందే మన రాష్ట్రంలో అఖిల పక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అందరి అభిప్రాయ సేకరణ తర్వాతే డీఎంకే సమావేశంపై తమ వైఖరి చెబుతామని అన్నారు.

**- పన్ను వసూళ్లలో తెలంగాణ అగ్రస్థానం**

2లో..

## తమిళనాడులో ముదిరిన త్రిభాషా వివాదం

- హిందీ రూపీ '?' సింబల్ తిరస్కరించిన స్టాలిన్




**చెన్నై (ప్రశ్న న్యూస్)** తమిళనాడు సర్కారు, కేంద్ర ప్రభుత్వం మధ్య త్రిభాషా విద్యా విధానంపై చాలా రోజులుగా గొడవ జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇప్పుడు తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీసుకున్న ఓ నిర్ణయం చూస్తుంటే ఈ వివాదం మరింత ముదిరినట్లుగా అర్థం అవుతుంది. ముఖ్యంగా ఈరోజు తమిళనాడు ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టగా లోగోలో భారీ మార్పులు చేపట్టింది ముఖ్యంగా బడ్జెట్ లోగోలో ఉండే హిందీ రూపాయి గుర్తులో తమిళ అక్షరాన్ని పెట్టింది.
దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అందరూ హిందీ, ఇంగ్లీషుతో పాటు ఓ స్థానిక భాషను కూడా నేర్చుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వం త్రిభాషా విద్యా విధానాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ సూత్రాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని చెప్పగా తమిళనాడు ప్రభుత్వం మాత్రం ససేమిరా అంటోంది. తాము ఈ త్రిభాషా విధానాన్ని అస్సలే అమలు చేయమంటూనే హిందీ నేర్చుకోమని బలవంతం చేయొద్దని

2లో..

## స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు

- అసెంబ్లీ నుంచి జగదీష్ రెడ్డి సస్పెన్షన్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాలు మరింత హీటెక్కాయి. సభలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న కారణంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనకుండా సస్పెండ్ చేశారు. స్పీకర్ పదవికి భంగం కలిగేలా వ్యవహరించినందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు సభలో ప్రకటించారు. ఉదయం నుంచి తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. సభలో ప్రతిపక్షానికి తక్కువ అవకాశాలు ఇస్తున్నారని

2లో..

## నన్ను ప్రపంచబ్యాంక్ జీతగాడినన్నారు

- అసెంబ్లీలో చంద్రబాబు కీలక ప్రసంగం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** దేశంలో తొలి సారి విద్యుత్ సంస్కరణలు అమలు చేసింది తానేనని అలా చేసినందుకు తనను ప్రపంచ బ్యాంక్ జీతగాడని విమర్శించారన్నారు. అయితే తాను చేసిన పని వల్ల విద్యుత్ రంగం మెరుగుపడిందని అసెంబ్లీలో పవర్ సెక్టర్ పై చర్చలో చంద్రబాబు ప్రసంగించారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన విద్యుత్ రంగాన్ని 9 నెలల్లోనే గాడిన పెట్టాం. గత పాలకుల విధ్వంసం వల్ల ఆ రంగంలో వ్యవస్థలో అంతుబట్టని సమస్యలు ఉన్నాయన్నారు. క్లీన్ ఎనర్జీ పాలసీ ప్రకటించాక రూ.5.19 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎంఓయూలు కుదుర్చుకున్నాం. దీని ద్వారా రాష్ట్రంలోని 3.66 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. రాబోయే ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు తెలిపారు.

**- విద్యుత్ రంగంలో సంస్కరణల ఫలితాలు**

విద్యుత్ రంగంలో 30 ఏళ్లకు ముందు ఉన్న వ్యవస్థను చూశాను ఇప్పుడున్న వ్యవస్థను చూస్తున్నాను. 2004కు ముందు మేం అసెంబ్లీలో ఉంటే ప్రతిపక్షాలు వెళ్లి విద్యుత్ సౌధ వద్ద ఆందోళనలు చేసేవి. నేను అసెంబ్లీ నుంచి బటయకు వెళ్లి పొలాలు చూసి వచ్చి మళ్లీ సభ్యులకు సమాధానం చెప్పేవాడినన్నారు. గతంలో గ్రామాల్లో కరెంట్ ఎప్పుడో

2లో..

## కూటమి కుట్రలు కంట్రోల్ చేయండి

- గవర్నర్‌కు వైఎస్ఆర్‌సీపీ లేఖ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లోకూటమి ప్రభుత్వం అప్రజాస్వామికంగా పాలిస్తోందని తమ నేతలను, మద్దతుదారులను టార్గెట్ చేస్తోందని వైసీపీ ఆరోపించింది. దీనిపై ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలను సరి చేయాలని ఆయనకు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సహా ప్రజాప్రతినిధులు లేఖ రాశారు. గవర్నర్‌కు వైసీపీ నేతలు రాసిన లేఖ లో" ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని చర్యలను మీ దృష్టికి తీసుకొస్తున్నాం.

2లో..

## నేడు తెలంగాణ వ్యాప్తంగా నిరసనలకు కేటీఆర్ పిలుపు

- జగదీశ్ రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సస్పెండ్ చేశారన్న కేటీఆర్
- స్పీకర్‌ను ఉద్దేశించి అగౌరవంగా ఏమీ మాట్లాడలేదన్న కేటీఆర్
- నిబంధనలకు విరుద్ధంగా సభలో మాట్లాడలేదని వ్యాఖ్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నుంచి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే

2లో..

## డీలిమిటేషన్‌పై పోరాటం

- సీఎం రేవంత్‌ను ఆహ్వానించిన డీఎంకే నేతలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్)తో వాటిల్లే నష్టాలపై చర్చించేందుకు ఉద్దేశించిన సమావేశానికి హాజరుకావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆహ్వానించారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డిని తమిళనాడు ముఖ్యమంత్రి తరఫున ఆ రాష్ట్ర మంత్రి టీకే నెహ్రూ ఆధ్వర్యంలోని డీఎంకే ప్రతినిధి బృందం ఆహ్వానించింది. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై చర్చించేందుకు ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులతో ఈ నెల 22న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్) పేరుతో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దక్షిణాది రాష్ట్రాలపై కుట్ర పన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. ఇది డీలిమిటేషన్ కాదని దక్షిణాది రాష్ట్రాలకు పరిమితి విధించడం అవుతుందని ఆయన అన్నారు. బీజేపీ దక్షిణాది రాష్ట్రాలపై కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజలు బీజేపీని తిరస్కరించడం వల్లే ఇలా చేస్తోందని ఆరోపణలు చేశారు. కర్ణాటకలోనూ బీజేపీకి అధికారం పోయిందని అందుకే దక్షిణాదిపై పగ సాధిస్తోందని ఏదేమైనా డీలిమిటేషన్ విషయంలో బీజేపీ కుట్రలను సాగనిచ్చే ప్రసక్తే లేదన్నారు. సిద్ధాంతాల పరంగా స్టాలిన్ నిర్ణయంతో కాంగ్రెస్ ఏకీభవిస్తోందన్నారు. ఈ సమావేశానికి వెళ్లాలా లేదా అనేది అధిష్ఠానాన్ని అడిగి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఏకగ్రీవం

- మండలికి విజయశాంతితోపాటు ఆ నలుగురు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్య ఎన్నికయ్యారు. అయితే, ఈ ఐదుగురు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. కాగా, నామినేషన్ల గడువు గురువారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు

2లో..

## ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవం

- నాగబాబుతోపాటు ఆ నలుగురు మండలికి



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలోని ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు దాదాపు ఏకగ్రీవం అయ్యాయి. ఏపీలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఖాళీ అయిన ఈ 5 స్థానాల్లో మూడు టీడీపీ, ఒకటి జనసేన, మరోకటి బీజేపీకి కేటాయించిన సంగతి తెలిసిందే. జనసేన అభ్యర్థిగా ఇప్పటికే

2లో..

## నేతల స్టేచర్ కాదు.. ప్రజల ఫ్యూచర్ ఆలోచించండి

- ప్రభుత్వంపై బండి సంజయ్ విమర్శలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. రైతు భరోసా ఇవ్వడం లేదని, రుణమాఫీ పూర్తి చేయరని, పంట నష్ట పరిహారం ఇవ్వరని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ మార్క్ రైతు సంక్షేమ రాజ్యమంటే ఇదేనా? అని ప్రశ్నించారు. రాజకీయ నాయకుల స్టేచర్ గురించి కాకుండా రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించాలని అన్నారు.

2లో..

### ఎస్ఎల్బీసీలో కొనసాగుతున్న

# సహాయక చర్యలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గంలో సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఫిబ్రవరి 22న సొరంగ మార్గంలో ప్రమాదం జరగ్గా 8 మంది చిక్కుకుపోయారు. 16వ రోజున టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్ గురు ప్రీత్ సింగ్ ఆపరేటర్ మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. పార్థివ దేహాన్ని పంజాబ్లోని వారి కుటుంబ సభ్యులకు సైతం అప్పగించారు. మిగిలిన ఏడుగురి కోసం నిరంతర అన్వేషణ కొనసాగుతోంది. వారి జాడను కనిపెట్టేందుకు సింగరేణి రెస్క్యూ బృందాలు, ర్యాట్ మైనర్స్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే, అన్వి రోబోటిక్స్, కేరళ కాడవర్ డాగ్స్, ఆర్మీతో కూడిన సహాయక బృందాలు నిత్యం శ్రమిస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం అనుమానిత ప్రాంతాలైన డీ-1, డీ-2 వద్ద తవ్వకాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. సహాయక చర్యలకు అడ్డుగా నిలిచిన టీబీఎం వెనక భాగాన్ని గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లు, అల్ట్రా థర్మల్ కట్టర్లో కత్తిరించి ఎప్పటికప్పుడు ఆ భాగాన్ని లోకో ట్రైన్ ద్వారా బైటకు పంపుతున్నారు. మరోమారు కేరళ కాడవర్ డాగ్స్ చిక్కుకున్న వారి కోసం గాలింపు చేపట్టాయి. స్వయంచాలిత వ్యవస్థతో పని చేసే మట్టిని తవ్వే రోబోలను లోపల వినియోగించే ప్రయత్నం చేస్తున్నారు.మూడు చోట్ల పైకప్పు కూలకుండా టైగర్ కాగ్స్ను ఏర్పాటు చేశారు. నిరంతరాయంగా డీ-వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. సహాయ చర్యలను విపత్తు నిర్వాహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా పాలనాధికారి బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏ రోజుకు ఆ రోజు చేయవలసిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నారు.

# పాతసామాను బయటపడేస్తేనే బీజేపీకి మంచి రోజులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో బీజేపీ పని తీరుపై ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హెూలీపై విధించిన ఆంక్షలను తప్పుపట్టిన ఆయన బీజేపీ పని తీరుపై కూడా షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తేనే హిందూ మతం సేఫ్గా ఉంటుందని అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ముందు పార్టీలో మార్పులు జరగాలని సూచించారు రాజాసింగ్. పాత సామాను బయటకు పంపించేస్తేనే బీజేపీ బాగుపడుతుందన్నారు. కేంద్ర అధినాయకత్వం దీనిపై ఆలోచన చేయాలని సూచించారు. రాష్ట్ర నాయకులపై రాజా సింగ్ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే వాళ్లతోనే కుమ్మక్కు అవుతున్నారని ఆరోపించారు. వాళ్లతోనే సీక్రెట్ మీటింగ్ పెట్టుకుంటుంటున్నారి విమర్శించారు. ఇలా చేస్తే తెలంగాణలో బీజేపీ ఎప్పుడు అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు. ఇలాంటి వాటిని కేంద్ర నాయకత్వం గమనించాలని రాజా సింగ్ అభిప్రాయపడ్డారు. ఇది నా పార్టీ, నా అయ్య పార్టీ అనేటోళ్లు చాలా మంది ఉన్నారని తెలిపారు. అలాంటి వాళ్లను రిటైర్ చేస్తేనే బీజేపీకి మంచి రోజులు వస్తాయని సూచించారు. ఇది తన ఒక్కడి అభిప్రాయం కాదని చాలా మంది బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు మనసులో మాట ఇదేనన్నారు. ఇలాంటి వాటి వల్లే హెూలీపై ప్రభుత్వం ఆంక్షలు విధించిందని ఆరోపించారు రాజాసింగ్. హెూలీ ఎట్లా జరుపుకోవాలనేది పోలీస్ అధికారులు చెప్తారా అని ప్రశ్నించారు. హిందువులతోని పెట్టుకుంటే కెసిఆర్ పరిస్థితి ఏమైందో ఆలోచన చేయాలని రేవంత్ రెడ్డికి సూచించారు. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు.

# 2 లక్షల మందికి నైపుణ్య శిక్షణ

సంబంధించి యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం ప్రముఖ సంస్థ మైక్రోసాఫ్ట్తో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది. సచివాలయంలో ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఏడాదిలో 2 లక్షల మందికి యువతకు ఏఐ, ఇతర టెక్నాలజీలపై ట్రైనింగ్ ఇవ్వనున్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలకు సంబంధించి నైపుణ్యాలను పెంపొందించటంతో పాటుగా ఐటీ ఆధారిత కంపెనీలకు అవసరమైన సిబ్బందిని తయారు చేయడం ఈ ఒప్పందం ఉద్దేశంగా అధికారులు తెలిపారు. ఏపీ ప్రభుత్వం మైక్రోసాఫ్ట్ సంస్థల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ఏడాది వ్యవధిలో 2 లక్షలమంది యువతకు మైక్రోసాఫ్ట్ సంస్థ నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనుంది. ఈ ట్రైనింగ్ ద్వారా కృత్రిమమేధ, ఇతర అధునాతన టెక్నాలజీలలో అంతర్జాతీయంగా వస్తున్న అవకాశాలను యువత అందిపుచ్చుకుని, ఉద్యోగాలు పొందేందుకు వీలుకానుంది. ఒప్పందం ప్రకారం 2 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వచ్చేలా మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇవ్వనుంది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని 50 ఇంజినీరింగ్ కాలేజీల్లో పనిచేసే 500 మంది అధ్యాపకులకు శిక్షణ ఇవ్వనునున్నారు. ఈ కాలేజీల్లో చదివే 10వేల మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్లో ట్రైనింగ్ ఇస్తారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న 30 ఐటీఐలలో 30 వేల మంది విద్యార్థులకు డిజిటల్ ప్రొడక్టివిటీలో ట్రైనింగ్ ఇస్తారు. అలాగే యునిసెఫ్ భాగస్వామ్యంతో 40,000 మందికి, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ సహకారంతో మరో 20 వేల మందికి కృత్రిమ మేధ నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. మరోవైపు విద్యాసంస్థల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాఠాలను ప్రవేశపెట్టేందుకు అవసరమైన శిక్షణ, సర్టిఫికేషన్ మైక్రోసాఫ్ట్ అందిస్తుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు.

# నేను ఎవరి ట్రాప్లో పడలేదు

10 ఏళ్లలో కేసీఆర్ ఒక్క కొత్త పాలసీ కూడా తీసుకురాలేదని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. నిరుద్యోగాన్ని 8.8 శాతం నుంచి 6.1 శాతానికి తగ్గించామన్నారు. రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు తెచ్చామని వివరించారు. పన్ను వసూళ్లలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు.

### - తెలంగాణకు రావాల్సిన వాటిని కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదు

రాష్ట్రానికి సంబంధించిన అంశాలు సాధించుకు రావాలని తాను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరుతున్నానని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన వాటి గురించి కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు ఇచ్చిన హామీల గురించి అడుగుతున్నామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, కేంద్ర ప్రాజెక్టులు ఇవ్వాలని అడుగుతున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

### - మెట్రో హైదరాబాద్కు గేమ్ ఛేంజర్

మెట్రోకు కేంద్ర మంత్రివర్గం అనుమతిస్తే పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ ఛేంజర్ అని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో తమిళనాడులో మెట్రో ప్రకటనలో నిర్మలా సీతారామన్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. మామునూరు ఎయిర్ పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని తెలిపారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే సరిపోతుందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రాని వారికి అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామని హామీ ఇచ్చామని, అందుకే పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి కార్పొరేషన్ పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్కు ఎమ్మెల్సీలు ఇచ్చామని వెల్లడించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేళ్ల కాలంలో ఒక్క కొత్త పాలసీని కూడా తీసుకురాలేదని ఆరోపించారు.

# తమిళనాడులో ముదిరిన త్రిభాషా వివాదం

కోరుతోంది. మరోవైపు బీజేపీ సర్కారు పిల్లలు అన్ని భాషలు నేర్చుకుంటే మంచిదని కాబట్టి కచ్చితంగా హిందీ నేర్చుకోవాలని వివరిస్తోంది. కానీ తమిళనాడు ప్రభుత్వం ఒప్పుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు సమగ్ర శిక్షా అభియాన్ కింద అందించాల్సి రూ.573 కోట్లను నిలిపేవింది. ఎన్ఈపీ మార్గదర్శకాలు అమలు చేస్తేనే ఆ డబ్బులు అందిస్తామని చెబుతోంది. ఇదంతా ఇలా ఉండగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా ప్రవేశ పెట్టిన తమిళనాడు బడ్జెట్లో రూపాయి సింబల్ను తొలగించారు. ముఖ్యంగా హిందీ భాషలో ఉండే (?)ను తొలగించి దాని స్థానంలో తమిళ అక్షరాన్ని పెట్టారు. గతంలో తమిళనాడు బడ్జెట్ పత్రాల్లో '?' చిహ్నాన్నే ఉంచేవారు. కానీ ఈమధ్య జరుగుతున్న హిందీ వివాదంతో తమిళనాడు సర్కారు ఈ సింబల్ను మార్చేసింది. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్యే ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. అందరికీ అన్నీ అంటూ రాసుకొచ్చి మరీ ఇందుకు సంబంధించిన వీడియోను షేర్ చేశారు. అలాగే రాష్ట్రంలోని ప్రజలు అందరికీ అన్ని విషయాల్లో సమాన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అర్థం వచ్చేలా తెలిపారు. తమిళ సాంస్కృతిక గుర్తింపు, భాషా గర్వాన్ని తిరిగి పొందేలా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. సీఎం తీసుకున్న ఈ నిర్ణయంపై బీజేపీ విమర్శలు గుప్పిస్తుండగా తమిళనాడు ప్రజలు మాత్రం స్వాగతిస్తున్నారు. మాతృ భాషను కాపాడుకునేందుకు తీసుకున్న చర్య ఇదంటూ అభివర్ణిస్తున్నారు.

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు

ఆరోపిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. సభ మీ ఒక్కరిది కాదని అందరిది అని అన్నారు. ఇది స్పీకర్ను ఉద్దేశించి అన్నట్టు కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. దీనికి బీఆర్ఎస్ నేతలు కూడా కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలోనే గందరగోళం నెలకొంది. సభను పదిహేను నిమిషాల పాటు వాయిదా వేసిన తర్వాత పలు కీలక పరిమామాలు చోటు చేసుకున్నాయి. బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు అసలు జగదీష్ రెడ్డి ఏం మాట్లాడారో బయట పెట్టాలని కోరారు. సభ్యుడు మాట్లాడిన ఇష్యూని చూపుతూ 15 నిమిషాలు అని చెప్పి ఇన్ని గంటల సేపు వాయిదా వేయడం సభా సంప్రదాయాలకు మంచిది కాదని స్పీకర్ వాయిదా సమయంలో చెప్పారు. ఆల్ పార్టీ ఫ్లోర్ లీడర్లను పిలిచి సభలో జగదీష్ రెడ్డి మాట్లాడింది వీడియో ప్లే చేసి చూపండని స్పీకర్ నీ కోరామని ఆయన చెప్పారు. నిజంగానే జగదీష్ రెడ్డి గారు తప్పు మాట్లాడి ఉంటే విచారం వ్యక్తం చేస్తామని సభ్యుడు తప్పు మాట్లాడాడని మీరు భావిస్తే వాక్యాలు వెనక్కి తీసుకుంటామన్నారు. ముందు సభ నడపండి అని విజ్ఞప్తి చేశామని సభా సమయం వృధా అవుతందని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లామని హరీష్ రావు చెప్పారు. సభ ప్రారంభమైన తర్వాత అధికార పార్టీ సభ్యులు జగదీష్ రెడ్డి తీరును ఖండించారు. ఆయనను సభ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. సభ్యుల విజ్ఞప్తి మేరకు ఈ సెషన్ వరకూ ఆయనపై సస్పెన్షన్ వేటు వేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. ఓ దశలో ఆయనపై అనర్హతా వేటు వేస్తారన్న ప్రచారం కూడా జరిగింది. జగదీష్ రెడ్డి విషయాన్ని తేలికగా తీసుకోకూడదని నిర్ణయించుకున్న అధికార పక్షం ఈ విషయంలో కఠినంగా వ్యవహరించడం ద్వారా అసెంబ్లీలో వారు వ్యవహరించిన విధానం మరింత బలంగా ప్రజల్లోకి వెళ్లేలా చేయాలని అనుకున్నారు. ఆ ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించినట్లుగా తెలుస్తోంది. గతంలో శాసనమండలి చైర్మన్ పై గవర్నర్ ప్రసంగం సందర్భంగా హెడ్ ఫోన్లు విసిరేశారన్న కారణంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ అభ్యర్థిత్వాలను రద్దు చేశారు. అలాంటి చర్య తీసుకుంటే ఎలా ఉంటుందని కూడా చర్చించినట్లుగా తెలుస్తోంది. అయితే మరోసారి అలాంటి తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకోవచ్చని ఈ సారికి సస్పెన్షన్ కు ప్రతిపాదిద్దామని అందరూ అభిప్రాయానికి వచ్చి ఆ మేరకు సభ ప్రారంభమైన తర్వాత సస్పెన్షన్ అంశాన్ని డిమాండ్ చేసినట్లుగా కనిపిస్తోంది.

# నన్ను ప్రపంచబ్యాంక్ జీతగాడినన్నారు

వస్తుందో తెలీదు. ఇక రైతులు అయితే కరెంట్ రాగానే రైతులంతా ఒకేసారి మోటార్లు వేసేవారు. లో ఓల్టేజ్ వల్ల మోటార్లు కాలిపోయేవి. నేను 2012లో పాదయాత్ర చేశాను. కొన్నిచోట్ల రైతులు చలిమంట వేసుకుని కరెంట్ కోసం కూర్చునేవారు. ఏంటి ఇక్కడ కూర్చున్నారని అడిగితే కరెంట్ కోసం చూస్తున్నామని చెప్పారు. చాలా మంది రైతులు పాముకాటుకు గురయ్యేవారు. ఇవన్నీ చూశాక 2014లో అధికారంలోకి వచ్చాక 9 గంటల విద్యుత్ పగటిపూటే ఇచ్చామని గుర్తుచేశారు.

### - ప్రపంచబ్యాక్ జీతగాడ్నని అన్నారు

వ్యవసాయానికి ఎంతోకొంత రైతుల నుంచి వసూలు చేసేవారు. మేం వచ్చాక స్లాబ్ రేట్ తెచ్చి రైతులను ఆదుకున్నాం. దీంతో మీటర్ రీడింగ్ కోసం స్పాట్ బిల్లింగ్ విధానాన్ని తీసుకొచ్చాం. ప్రపంచమంతా అధ్యయం చేశాను. విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చింది టీడీపీనే. అప్పుడు నన్ను ప్రతిపక్షాలు ప్రపంచ బ్యాంకు జీతగాడు అన్నారు. అయినా ప్రజలకోసం, రాష్ట్రంకోసం ఆ మాట పడ్డాను. 1995లో 10 నుంచి 15 గంటలదాకా విద్యుత్ కోతలు ఉండేవి. 1998లో సంస్కరణలు దేశంలోనే మొట్టమొదటి సారి తెచ్చాం. ఎనర్జీ ఆడిటింగ్ విధానం తీసుకొచ్చాం. డిస్ట్రిబ్యూషన్, జనరేషన్, ట్రాన్స్ మిషన్ కమిటీలుగా విభజించాం. కరెంట్ కొరతలను 2004 నాటికి అధిగమించాం. కరెంట్ కొరతలేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశాం. ఆ ఫలితాలు చూసి సంతోషించా. కానీ అవి ప్రజలకు అర్థంకాకపోవడం 2004లో ఓడిపోవడానికి కారణం అయింది. రాష్ట్రానికి లాభాలు వచ్చాయి నాకు కష్టాలు వచ్చాయని చమత్కరించారు.

### - ఒక వ్యక్తి అహం వల్ల రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది

2014లో అధికారంలోకి వచ్చాక మళ్లీ విద్యుత్ అంశంపై స్టడీ చేశాం. 22.5 మిలియన్ల కొరత ఉంటే సవాల్గా తీసుకుని 2018 జనవరి నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దాం. జాతీయ తలసరి వినియోగం 17 శాతం ఉంటే మనం 23 శాతానికి పెంచాం. సోలార్, విండ్ ద్వారా 7,700 మెగావాట్ల విద్యుత్ను ఉత్పత్తి చేశాం. ఏ రాష్ట్రం కూడా ఈ విధంగా చేయలేదు. ఐదేళ్లు కరెంట్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన కరెంట్ అందించాం. 2019-24లో మధ్య మళ్లీ చీకటి రోజులు వచ్చాయి. అసమర్థ పాలన వల్ల ఇష్టానుసారంగా చేశారనడానికి ఇదొక కేస్ స్టడీ. విద్యుత్ రంగాన్ని మళ్లీ చీకట్లోకి నెట్టారు. ఏ రాష్ట్రంలోనైనా పీపీఏల ఆధారంగా పెట్టుబడులు పెడతారు. దావోస్లో కూడా పీపీఏల రద్దుపై చర్చలు జరిగాయి. వితండ వాదంతో కావాలని అవినీతి ఆరోపణలు చేసి సోలార్ విద్యుత్ వాడలేదు. హైకోర్టు మొట్టికాయలు వేయడంతో రూ.9 వేల కోట్లు చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. ఆనాడు కరెంట్ వాడుకుని ఉంటే మనకు సమస్యలు వచ్చేవి కాదు. ఒక అహంకారం వల్ల రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చిందన్నారు.

### - గత ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు

నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయిన నాకే విద్యుత్ చార్జీల్లో పెట్టిన రకరకాల పేర్లు అర్థం కాలేదని చంద్రబాబు చెప్పారు. ఫ్యూయల్ సర్ఛార్జీ , ట్రూఅప్ ఛార్జీలు , ఎలక్ట్రిసిటీ డ్యూటీ ల పేరుతో కోట్లు వసూలు చేశారన్నారు. నేనున్నప్పుడు 6 పైసలువేస్తే అది కూడా విద్యుత్ బోర్డే తీసుకునేది. 2019-24 మధ్య 9 సార్లు ఛార్జీలు పెంచి రూ.32,166 కోట్లు భారం వేశారు. గత ప్రభుత్వం పెంచిన ఛార్జీల భారం గతేడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో ప్రజలపై పడింది. పవర్ సప్లై అగ్రిమెంట్, సెకీలు భారంగా అయ్యాయి. కానీ సంతకాలు పెట్టాక వెనక్కి తీసుకుంటే ఫినాల్టీలు కట్టడంతోపాటు, విశ్వతనీయత పోతుంది. అయినప్పటికీ వీటన్నింటినీ సాకుగా చూపి తప్పించుకోవడానికి సిద్ధంగా లేనని చంద్రబాబు స్పష్టం చేశారు.

### - ప్రతి నియోజవర్గంలో 10 వేల రూఫ్టాప్ల ఏర్పాటు

భూతాపం పెరిగుతోంది. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ, హైడల్, రెన్యూవబుల్, బ్యాటరీ విద్యుత్ వినియోగించుకునేందుకు కసరత్తు చేస్తున్నాం. కరెంట్ను ఇళ్లు, పరిశ్రమలు, వాహనాలకు వాడుతున్నాం. సస్టెయినబుల్ ఎకానమీ ఉండాలంటే గ్రీన్ ఎనర్జీ వినియోగం తప్ప మరో మార్గం లేదు. రాబోయే రోజుల్లో విమానాలు, ఓడలు కూడా గ్రీన్ ఎనర్జీతో నడిచేలా రాబోతున్నాయి. ఎనర్జీని ఎగుమతికి ఉపయోగించుకోబోతున్నాం. 500 గిగా వాట్లు గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేస్తామని ప్రధాని మోదీ అన్నారు అందులో మనం 160 గిగావాట్లు టార్గెట్ పెట్టుకున్నాం. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన్ కింద ప్రతి ఒక్కరి ఇంట్లో కరెంట్ ఉత్పత్తి చేసుకోవచ్చు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సూర్యఘర్ కింద 2 కిలో వాట్ల విద్యుత్ ఉత్పత్తికి రాయితీ అందిస్తామన్నారు. 140 యూనిట్లు గ్రిడ్కు విక్రయిస్తే ఒక్కో కుటుంబానికి రూ.300 ఆదాయం వస్తుంది. నిర్వహణకు కూడా ఏజన్సీని పెడతాం. 3 కిలో వాట్స్కు రూ.78 వేలు సబ్సీడీ వస్తుంది. మిగతా 70 వేలకు అవసరమైతే పెట్టుబడి ప్రభుత్వమే పెడుతుంది, లేదంటే బ్యాంకు ద్వారా రుణం అందిస్తామని హామీ ఇచ్చారు.

### - పీఎం కుసుమ్ కింద 4 లక్షల పంపుసెట్లు

పీఎం కుసుమ్ కింద లక్ష వ్యవసాయ పంపుసెట్లను కేంద్రం కేటాయించింది. మనం మరో 4 లక్షల సోలార్ పంపుసెట్లు రాష్ట్రానికి కేటాయించాలని కోరామని చంద్రబాబు తెలిపారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ను కేంద్రం ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించింది. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కేంద్రం ఇస్తోంది. 1000 మెగావాట్లకు రూ.270 కోట్లు వీజీఎఫ్ కేంద్రం ఇస్తోంది. జమ్మలమడుగు, ఘనిలో 225-450 మెగావాట్లు చొప్పున, కుప్పంలో 50-100 మెగావాట్ల సామర్థ్యం కలిగిన బ్యాటరీ స్టోరేజీ సిస్టమ్ కోసం ఎంపిక చేశాం. పంప్డ్ ఎనర్జీ కంటే బ్యాటరీ స్టోరేజీ ఖర్చు ఎక్కువ అవుతుంది. కరెంట్ చార్జీలు ఎందుకు పెరుగుతున్నాయనుకున్నందుకు 2014 నుంచి 2018 వరకు రూ.4.40 సగటు యూనిట్ కాస్ట్ అవుతోంది. 2019 నుంచి 24 వరకు సగటున యూనిట్ కొనుగోలుకు రూ.6.90 అయింది. ఈ భారం ప్రజలే మోస్తున్నారు.

### - రాష్ట్రంలో 5 వేల ఈవీ స్టేషన్లు

ఎలక్ట్రిటిక్ వాహనాల వినియోగంలో వెనకబడి ఉన్నాం. గ్రీన్ ఎనర్జీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి 30 కి.మీ ఒక ఛార్జింగ్ స్టేషన్ చొప్పున మొత్తం 5 వేల స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నాం. ఇవి కాకుండా 26.26 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు రూ.1.12 లక్షల కోట్ల పెట్టుబడులకు ప్రతిపాదనలు వచ్చాయి. పోలవరం హైడ్రో పవర్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. రాబోయే ఐదేళ్లలో జెన్కో ద్వారా రూ.1.07 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి చేసి మనకు కావాల్సిన విద్యుత్ ను ఉత్పత్తి చేసుకునేందుకు ముందుకెళ్తున్నాం. ట్రాన్స్ మిషన్ కెపాసిటీని 16,507 మెగావాట్లకు పెంచుతాం. దీనికి రూ.6 వేల కోట్లు ఖర్చు చేస్తామని చంద్రబాబు తెలిపారు.

# ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవం

కొణిదెల నాగబాబు, టీడీపీ నుంచి బీద రవిచంద్ర, బీటీ నాయుడు, కావలి గ్రీష్మ, బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్రమాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు నామినేషన్లు దాఖలు చేశారు. ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రంతో ముగిసింది. ఏకగ్రీవం కావడంతో జనసేన తరఫున నామినేషన్ దాఖలు చేసిన కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు), బీద రవిచంద్ర (టీడీపీ), బి. తిరుమల నాయుడు (టీడీపీ), కావలి గ్రీష్మ (టీడీపీ), సోము వీర్రాజు (బీజేపీ) ఏకగ్రీవమైనట్లు రిటర్నింగ్ అధికారి ఆర్. వనితారావు వెల్లడించారు. అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు.

# కూటమి కుట్రలు కంట్రోల్ చేయండి

రాజ్యాంగ విరుద్ధమైన, చట్టవిరుద్ధమైన చర్యలు, ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగం అహంకార వైఖరిని స్పష్టం చేస్తున్నాయి. నాయకత్వ ఆలోచనను ఈ చర్యల ద్వారా చూడవచ్చు. పాలకులకు రాజ్యాంగ బాధ్యతలపై గౌరవం లేదు. భారత రాజ్యాంగం ప్రాథమిక సూత్రాల ఆధారంగా న్యాయమైన పాలన అందించాలన్న ఆలోచన లేదు. దేశంలోని న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థాయికి చెందిన వ్యక్తిగా, రాజ్యాంగ నిబంధనల గురించి మీకు బాగా తెలుసు. సమానత్వం, స్వేచ్ఛ, వ్యక్తిగత భద్రత హక్కులు ప్రతి పౌరుడికి సమానంగా ఇచ్చారు. ముఖ్యమంత్రి సూచనలతో రాష్ట్ర యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు చట్టానికి వ్యతిరేకంగా ఉన్నాయి. ఇలా చట్టాన్ని ఉల్లంఘించడం బాధాకరం. పక్షపాతం, అసహనంతో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. మేము ఇలాంటి ఘటనలు చాలా చూశాం. అనుభవిస్తున్నాము. ప్రభుత్వం చేస్తున్న దుశ్చరలకు, జవాబుదారీతనం లేకపోవడానికి ఉదారహణగా రెండు ఘటలను మీ దృష్టికి తీసుకురానున్నాం. మొదటిది, ఇటీవల గంగాధర నెల్లూరులో తన పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు అన్ని మీడియాల్లో వచ్చాయి. "వైఎస్ఆర్సీపీ కార్యకర్తలకు మీరు ఒక చిన్న సహాయం చేసినా, నేను ఊరుకోను. అది అధికారులైనా లేదా ప్రజాప్రతినిధులైనా పర్వాలేదు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వైఎస్ఆర్సీపీ శ్రేణులకు ఎవరూ సహాయం చేయకూడదు. వారికి సహాయం చేయడం పాముకి పాలు పోసినట్టే." ఒక ముఖ్యమంత్రి నోటి నుంచి ఇలాంటి మాటలు రావడం ఆశ్చర్యకరంగా ఉంది. ఇది చట్టాన్ని పూర్తి అగౌరవ పరిచినట్టే. ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమంత్రి ప్రతిపక్షాల పట్ల అసహనం, ద్వేషంతో ఈ స్థాయికి దిగజారగలడా అని నమ్మశక్యం కావడం లేదు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని మేము భావిస్తున్నాము. ప్రజాస్వామ్యం ప్రాథమిక సూత్రాలను ముఖ్యమంత్రి పట్టించుకోనట్లు కనిపిస్తోంది. ప్రతిపక్షం అంటే సిద్ధాంత వైవిధ్యం ఉంటుందే తప్ప వ్యక్తిగత శత్రువుగా చూడకూడదు. రెండోది, వైఎస్ఆర్సీపీ సభ్యులను ఎటువంటి కారణం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారనే విషయం రాష్ట్రంలో అందరికీ తెలిసిందే. వైసీపీ లీడర్లు, శ్రేణులు, జర్నలిస్టులు లేదా వైఎస్ఆర్సీపీ మద్దుతుదారులపై ప్రతిరోజూ కేసులు నమోదు చేస్తున్నారు. చట్టాన్ని అమలు చేసే అధికారులు ఎటువంటి ఆధారాలు లేకుండా కేసులు నమోదు చేస్తున్నారు. చట్టాన్ని ఉల్లంగించి చేసిన చర్యలు సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ తప్పులను న్యాయస్థానం ఎత్తి చూపుతున్నా సరిదిద్దుకోవడం లేదు. ప్రభుత్వంలోని ఏ నాయకుడు. అధికారి వినడానికి, అర్థం చేసుకోవడానికి, చట్టానికి అనుగుణంగా నడుచుకోవడానికి సిద్ధంగా లేదు. ఏకపక్షంగా కేసులు పెట్టడం దాడులు చేయడం సర్వసాధారణంగా మారాయి. రాష్ట్రంలో సాగుతున్న పక్షపాత, రాజ్యాంగ, చట్టవిరుద్ధమైన పాలన గమనించమని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. భారత రాజ్యాంగ స్ఫూర్తితో సాగే పాలన రాష్ట్రంలో పునరుద్ధరించాలని వేడుకుంటున్నాం. అందుకు తగిన రీతిలో జోక్యం చేసుకోవాలని కోరుతున్నాము." అని గవర్నర్కు లేఖలో వివరించారు. దీనిపై ప్రధానంగా మండలిలో ప్రతిపక్ష నేతగా బొత్స సత్యనారాయణం సంతకం ఉంది. అనంతరం కొందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా సంతకాలు చేశారు.

# నేడు తెలంగాణ వ్యాప్తంగా నిరసనలకు కేటీఆర్ పిలుపు

జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేశారని ఆరోపించారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. స్పీకర్ పట్ల జగదీశ్ రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అనని మాటను అన్నట్లుగా చిత్రీకరించారని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయనను సస్పెండ్ చేయడం దారుణమని కేటీఆర్ అన్నారు. జగీశ్ రెడ్డి స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా ఆయనకు ఇవ్వలేదని కేటీఆర్ అన్నారు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయలని సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని కేసీఆర్ ఆదేశించారని కేటీఆర్ తెలిపారు.

ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్ బాబుకు స్పష్టంగా చెప్పామన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలూ తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అయినా పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో సభను 5 గంటలపాటు వాయిదా వేశారన్నారు. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులతో మాట్లాడించి జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని కేటీఆర్ అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యకు భవిష్యత్లో తగిన మూల్యం చెల్లించుకుంటారని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీది పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు పేరుకేమో ప్రజాపాలన చేసేదేమో అప్రజాస్వామిక పనులు. రైతాంగం తరుపున, ఆడబిడ్డల తరుపున, ఆరు గ్యారంటీల అమలు గురించి ప్రశ్నిస్తే, తట్టుకోలేక కుయుక్తితో జగదీష్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిందని కేటీఆర్ మండిపడ్డారు.

రాష్ట్రంలోని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసేవన్నీ గమనిస్తూనే ఉన్నారని చెప్పారు. ప్రజల తరఫున శాసన సభలో బీఆర్ఎస్ ఉంటే.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారనే భయంతో మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక వైఖరికి వ్యతిరేకంగా, రేవంత్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా నేడు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనానికి పిలుపునిస్తున్నామని కేటీఆర్ తెలిపారు.

### - ఆ భయంతోనే సస్పెండ్ చేశారు: జగదీశ్ రెడ్డి

మరోవైపు, జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారని, కాంగ్రెస్ నేతలకు రేవంత్ క్లాస్ పీకిండని, ఆయన మెప్పు పొందడానికి ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి సస్పెన్షన్లు ఏవీ మమ్మల్ని ఆపలేవు, ప్రజాక్షేత్రంలో మా గొంతు నొక్కలేవని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజలు పడుతున్న కష్టాలను శాసనసభలో మరొక్కసారి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేశానే తప్ప, అందులో ఒక్క తప్పు మాట కానీ, స్పీకర్ని కించపరిచే మాట కానీ అనలేదు. నేను మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలిప్పి నిలబెడతాననే భయంతోనే నన్ను అక్రమంగా అసెంబ్లీ నుండి సస్పెండ్ చేశారు అని జగదీశ్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఏకగ్రీవం

రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.కాగా, ఎమ్మెల్సీలుగా ఎన్నికైన అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, దాసోజు శ్రవణ్ ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందినవారే కావడం గమనార్హం. ఎమ్మెల్యేల సంఖ్యా బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి మూడు, దాని మిత్రపక్షమైన సీపీఐకి ఒకటి, బీఆర్ఎస్ పార్టీ ఒక స్థానం గెలుచుకున్నాయి. కాగా, కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ఆసక్తికరంగా జరిగింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయశాంతి పేరు ఊహించని విధంగా తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది. పార్టీలో చేరిన సమయంలోనే ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విజయశాంతిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినట్లు తెలుస్తోంది. ఇక, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అద్దంకి దయాకర్కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించారు. అయితే, శంకర్ నాయక్ పేరు ఎవరు ప్రస్తావించకపోయినప్పటికీ ఆయనకు టికెట్ రావడం కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంలో చర్చనీయాంశంగా మారింది.

కాగా, కాంగ్రెస్ రాష్ట్ర కొత్త ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తనదైన శైలిలో అభ్యర్థుల ఎంపిక చేసినట్లు కూడా ప్రచారం జరిగింది. పార్టీ కోసం పనిచేసినవారికి, పార్టీలో పాత నేతలకు ప్రాధాన్యత ఉంటుందని ఇప్పటికే మీనాక్షి నటరాజన్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఎవరూ ఊహించని విధంగా విజయశాంతి, శంకర్ నాయక్ పేర్లు తెరపైకి రావడం గమనార్హం. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో అద్దంకి దయాకర్ మాల సామాజిక వర్గ నేతకు ప్రాధాన్యత లభించింది.

# నేతల స్టేచర్ కాదు.. ప్రజల ఫ్యూచర్ ఆలోచించండి

అసెంబ్లీలో రైతు సమస్యలపై చర్చించాలని బండి సంజయ్ సూచించారు. కష్టాల్లో ఉన్న అన్నదాతలను ఆదుకోవాలని యాసంగి పూర్తయ్యేంత వరకు నీళ్లు వదలాలని కోరారు. కాలువల్లో నీళ్లున్నా ఎందుకు వదలడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి రైతులు ఎందుకు మూల్యం చెల్లించాలని ప్రశ్నించారు.

10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండుతున్నా ప్రభుత్వానికి అన్నదాతల ఆక్రందనలు వినిపించడం లేదని సంజయ్ మండిపడ్డారు. ప్రతి విషయాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టేసి రేవంత్ ప్రభుత్వం తప్పించుకోవాలనుకుంటోందని విమర్శించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని అన్నారు.

# తాగిన మత్తులో గొంతు నులిమిన భర్త

**హైదరాబాద్ :** బోరబండ: రాజీవ్ గాంధీ నగర్లో దారుణం జరిగింది. పద్మ (50) అనే గృహిణి హత్యకు గురైంది. రాత్రి భర్త నరేందర్తో జరిగిన గొడవలో, తాగిన మత్తులో ఆమె గొంతు నులిమినట్టు నరేందర్ పోలీసులకు తెలిపాడు. పద్మ, నరేందర్ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్కు తరలించారు.

### పార్లమెంట్లో మొల్లమాంబ

# విగ్రహం ఏర్పాటు చేయాలి

**సికింద్రాబాద్** తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని పార్లమెంట్ లో ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీలో మొల్లమాంబ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలువేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులో మొట్టమొదటిసారిగా అనువదించిన కవయిత్రి మొల్లమాంబ అన్నారు. ఆమె తెలుగులో అనువదించిన రామాయణం వల్లనే ఎన్నో సినిమాలు తెరకెక్కించారని తెలిపారు. మహిళలకు చదువు లేని రోజుల్లోనే పట్టుదలతో చదువుకొని కవయిత్రి అయ్యారని కొనియాడారు. తెలుగు రాష్ట్రాల్లో మొల్లబాంబ లాంటి రచయిత్రి, కవి ఎవరు లేరన్నారు. మొల్లమాంబ జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## డా.కంభంపాటిస్వయం ప్రకాష్ సేవలుచిరస్మరణీయం

**హైదరాబాద్** వైద్య రంగంలో దివంగత డాక్టర్ కంభంపాటి స్వయం ప్రకాష్ చేసిన సేవలు చిరస్మరణీయమని టిపిసిసి అధికార ప్రభుత్వ ప్రతినిది డాక్టర్ సత్యం శ్రీరంగం కొనియాడారు.ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో డాక్టర్ కంభంపాటి స్వయంప్రకాష్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ కంభంపాటి స్వయం ప్రకాష్ 63వ జయంతి ఉత్సవాలనుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి అధికార ప్రభుత్వ ప్రతినిధి సత్యం శ్రీరంగం, పూర్వ అధికార భాష సంఘం అధ్యక్షుడు డాక్టర్ విజయబాబు, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్అనసూయ, అమృత ముళ్ళపు డి తో కలిసి స్వస్థ క్లినిక్ ప్రారంభోత్సవ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వయం ప్రకాష్ చేసిన అద్భుతమైన సేవలనుస్మరించుకున్నారు.ఆయన సహనంతో,మానవత్వంతో వైద్య సేవలు అందించారని కొనియాడారు.వారిస్వారకార్థం డా.స్వయం ప్రకాష్ కుమారుడు డాక్టర్ కంభంపాటి శ్రీనివాస్ స్వస్థ క్లినిక్ ద్వారా తండ్రి ఆశయాలను కొనసాగించడం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. విశిష్ట సేవలు అందించిన ప్రముఖవైద్యనిపుణులు చెరుకుపల్లి రఘు కార్డియాలజిస్ట్,డాక్టర్ కె వి ఎస్ ఎస్ ఆర్ కే శాస్త్రి ఎండోస్కోపిక్ సర్జన్ కు వైద్యరత్న, శ్రీ శంకర విద్యా భారతి యువ రక్షణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కుప్ప శ్రీనివాస్ ప్రసాద్ కు సురభి రత్న అవార్డులతో ఘనంగాసత్కరించారు. డాక్టర్ స్వయం ప్రకాష్ సహచరిణి రమా కంభంపాటి మాట్లాడుతూ...కంభంపాటిమెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆయనమహానీయఆశయాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. తన తండ్రి ఆశయాలను కొనసాగించేందుకు రాజమండ్రిలో హీలియెస్ హాస్పిటల్ ద్వారాసేవలందిస్తున్నామని డాక్టర్ కంభంపాటి లలిత తెలిపారు. దేశవ్యాప్తంగా తమ సేవలను విస్తృతం చేస్తామని డాక్టర్ కంభంపాటి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాధువు మహతి సంహిత, డాక్టర్ బులుసు సీతారాం తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# నందనవనం పార్క్ కబ్జాకు యత్నం

**– స్థానికుల పిర్యాదు**

**మేడ్చల్** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందనవనం పార్క్ ని కబ్జా చేసేందుకు గుర్తు తెలియని దుండగులపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తెలిపారు. ఉదయం కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు నందనవనం పార్క్ వద్ద ప్రహరీ గోడ ను పగలగొట్టి ఆక్రమించుకునేందుకు ప్రయత్నించడంతో స్థానికులకు వారికి మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందిని ఘటనస్థలనికి పంపించడం జరిగిందని వెంటనే పోలీసులకు కూడా సమాచారం అందించడంతో వారు కూడా అక్కడికి చేరుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై తాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు పేర్కొన్నారు.

### పట్టణ ప్రజలకు హోలీ మరియు

# రంజాన్ శుభాకాంక్షలు..

**– పట్టణ సీఐ వరగంటి రవి..**

**జమ్మికుంట** జమ్మికుంట ప్రజలకు పట్టణ సిఐ వరగంటి రవి, హోలీ మరియు రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు హోలీ సందర్భంగా స్థానికులతో మరియు బిర్యానీ పాయింట్ సెంటర్ వారితో మాట్లాడి రాత్రి 10 గంటల వరకు బిర్యాని పాయింట్ మూసివేయాలని మరియు హోలీ రోజున వాహనాలపై ఇద్దరి కంటే ఎక్కువ వెళ్లకూడదని రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండాలని,వాహనాలపై వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉండాలని ఇబ్బంది కలిగిస్తే నిందితులు ఎంతటి వారైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని , ప్రశాంత వాతావరణంలో వారి వారి ఇంటి వద్ద హోలీ సంబరాలు జరుపుకోవాలని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి, ప్రజలకు సూచించారు

### మన సంస్కృతిని ప్రపంచానికి

# చాటిన ఘనత కవితక్కదే

**- జాగృతితోనే బతుకమ్మ సంబరాలకు పునర్జీవం**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**- మంథనిలో ఘనంగా కవితక్క జన్మదిన వేడుకలు**




**మంథని** మన సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచస్థాయిలో చాటిన ఘనత కల్వకుంట్ల కవితక్కకే దక్కుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కూతురు అయినా ఒక సాధారణ నాయకురాలిగా కవితక్క తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుందన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో సైతం తనవంతుగా ముఖ్య పాత్ర పోషించిందని, ప్రజల్లో అనునిత్యం మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకునేవారన్నారు. జాగృతి సంస్థను ఏర్పాటుచేసి అనేక సేవలు అందించడంతో పాటు ప్రపంచంలోని తెలుగువాళ్లకు మన సంస్కృతిని చాటి చెప్పారన్నారు. అలాగే ప్రతి గ్రామంలో బతుకమ్మ ఆటలు ఆడుకునేవారని, కానీ జాగృతి సంస్థ ద్వారా కవితక్క అంగరంగ వైభవంగా బతుకమ్మసంబరాలు నిర్వహించి విశిష్టతను చాటారని, తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మకు పునర్జీవం ఇచ్చారని ఆయన కొనియాడారు. నిత్యం ప్రజల కోసం, తెలంగాణ కోసం ఆలోచన చేసే కవితక్కకు మంథని నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అభిమానుల పక్షాన పుట్టిన రోజు శుభాకాంక్షలను ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్, ఎక్కేటి అనంతరెడ్డి, ఏగోలపు శంకర్ గౌడ్, ఆరేపల్లి కుమార్, కాయితి సమ్మయ్య, ఆకుల రాజబాబు, మంథని లక్ష్మణ్, పోలు కనకరాజు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

### సాగు నీటి కోసం మధురా నగర్ చౌరస్తాలో

# రైతుల ధర్నా..

**- రైతుల ధర్నాకు బీఆర్ఎస్ నాయకుల మద్దతు**

**- రైతులకు మద్దతు తెలిపేందుకు బయలు దేరిన మాజీ ఎమ్మెల్యేను అరెస్టు చేసిన పోలీసులు**

**చొప్పదండి** 'ఒక్క తడికి నీరిస్తే పంటలు పండేవి. నోటికాడి బుక్క నేలపాలైందని,కనికరం లేని సర్కారును మునుపెన్నడూ చూడలేదు' అంటూ పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డెక్కిన రైతులు.. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంకు చెందిన రైతులు, గంగాధర మండలం మధురనగర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై గురువారం ధర్నా నిర్వహించారు.

ఈ దర్నాలో చొప్పదండి నియోజకవర్గంలోని దాదాపు వంద మందికి పైగా రైతులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాగునీటి కోసం ఆందోళనకు దిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాకు మద్దతుగా చొప్పదండి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ బయలు దేరగా ఆయనను గృహ నిర్భంధం చేసారు.

నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మద్దతూ తెలుపుతూ వారితో పాటు రోడ్డుపై బైటయించేందుకుప్రయత్నించగా పోలీసులు చెదర గొట్టి బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసారు. ఎల్లంపల్లి నుండి నారాయణపూర్ చెరువులోకి నీటిని నింపి తద్వారా కాలువల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నీరందకపోతే దాదాపు వేలాది ఎకరాలలో పంట నష్టపోతామని రైతులు వాపోయారు.నీళ్లు వదలకపోతే కరీంనగర్ కలెక్టరేట్, ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ధర్నాలో పాల్గొన్న రైతుల ఆందోళనను పోలీసులు జోక్యం చేసుకుని విరమింపజేశారు.

### నీరా కేఫ్ను తెలంగాణ కల్లు గీతా

# ఆర్థిక సహకార సంస్థకు బదిలీ

**- మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్** టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరా కేఫ్ దాని ఆస్తులను తెలంగాణ కల్లు గీతా ఆర్థిక సహకార సంస్థకు కి బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోదీనికి సంబంధించిన ఒప్పంద పత్రంపై పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంతకాలు చేశారు. ఇప్పటి దాకా టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్ ఇక నుండి కల్లు గీతా ఆర్థిక సహకార సంస్థ ఆధ్వర్యంలో నడవనుంది.

నీరా కేఫ్ ను టాడీటాపర్ ఫెడరేషన్ కు అప్పగించడంతో గౌడ సంఘాలు మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు కు కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఈ ప్రక్రియ పూర్తి కావడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.

### ఇటుక బట్టి కార్మికుల

# పిల్లలకు ప్రత్యేక బోధన

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్** వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ప్రత్యేక బోధన అందిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.గంగాధర మండలం గట్టుబూత్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటుక బట్టి కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ చదువుతున్న సుమారు 50 మంది కార్మికుల పిల్లలతో ఒడియా, హిందీలో భాషల్లో మాట్లాడారు. వారికి ఇస్తున్న ఆహారం, బోధన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికుల పిల్లల కోసం యూనిఫామ్, షూ సాక్సులు, బ్యాగు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు పలు రాష్ట్రాల్లో సంచరించే అవకాశం ఉందని, అందువల్ల వారికి ఇంగ్లీషులో బోధించాలని, సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రత్యేక బోధన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలకు వైద్య పరీక్షలు చేయించాలని, రక్తహీనత ఉన్న వారిని గుర్తించి సరైన చికిత్స, అనుబంధ ఆహారం అందించాలని ఆదేశించారు. డెంటల్ క్యాంపు నిర్వహించి పరీక్షలు చేయించాలని తెలిపారు. పరిశుభ్రతను, నాణ్యతను గురించి వారికి అవగాహన కల్పించాలని అన్నారు.ఆరవ తరగతి విద్యార్థులకు బోధించిన కలెక్టర్: గట్టుపుత్కూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇక్కడి ఆరవ తరగతి పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. ఉన్నత రంగాల్లో రాణించేందుకు ఇంగ్లీష్ ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

### విద్యార్థులకు విద్యతోనే

# ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

**- ఎన్ఆర్ఐ రామకృష్ణ బాలినేని**



**పెద్దకూరపాడు :** విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని,విద్యార్థిదశలో పదవతరగతి కీలకమని ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం సాధ్యమని ఎన్నారై,జడ్పీ స్కూల్ పూర్వవిద్యార్థి,ఉత్తర అమెరికా తెలుగు సంఘం నేషనల్ కోఆర్డినేటర్ రామకృష్ణ బాలినేని అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న 64 మంది విద్యార్థులకు గురువారం పదవ తరగతి పరీక్షలు రాసేందుకు అవసరమయ్యే ప్యాడ్లు, పెన్నులు,పెన్సిల్, స్కేల్, పౌచ్ తదితర వస్తువులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా రామకృష్ణ బాలినేని మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలలో విద్యార్థులకు తమవంతు సహకారాన్ని అందిస్తామని బాగా చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.పూర్వ విద్యార్థి బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా పరీక్షలు రాయాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ మాట్లాడుతూ రామకృష్ణ బాలినేని వారి మిత్రబృందం ఇటీవల 72 వేల రూపాయలను స్కాలర్షిప్లుగా అందించారని వారు పాఠశాలకు చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని పట్టుదలతో చదివితే సులభంగా అనుకున్న లక్ష్యాన్ని చేరగలుగుతారన్నారు.ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు,దాసరి విజయ్ బెన్నిబాబు,ఉపాధ్యాయులు ఎం రాధాకృష్ణ ,పిడి సిహెచ్ వెంకట నాగరాజు,మురళి, మర్రెడ్డి,సత్యవతి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎన్నారై రామకృష్ణ బాలినేని దృశ్యాలవాతో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ,ఉపాధ్యాయ బృందం సత్కరించారు.

## స్మార్ట్ రేషన్కార్డులు జారీ టెండర్లకు పిలుపు

**హైదరాబాద్** కొత్త రేషన్కార్డులను స్మార్ట్ కార్డుల రూపంలో ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. రాష్ట్రంలో దాదాపు 90 లక్షల కుటుంబాలకు రేషన్కార్డులు ఉన్నాయి. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు లక్షల సంఖ్యలో ఉన్నారు. అందరికీ స్మార్ట్ రేషన్కార్డులు జారీ చేయనుంది. ఈ మేరకు సర్కారు టెండర్లు పిలిచింది. బిడ్ల దాఖలుకు మార్చి 25వ వరకు గడువు ఇచ్చింది ప్రీబిడ్ సమావేశాన్ని మార్చి 17న నిర్వహిస్తామని పేర్కొంది.

# కాలానికి ఎన్ని అవాంతరాలో.. నీ పయనం ఎటో

ఎన్నో ఎన్నెన్నో ఆలోచనల మధ్య ఎగిసిపడే రామచిలకగా తారసపడ్డావ్..ఒకరికొకరు అభిప్రాయాలతో కలిసిపోయామ్..కాలం పెరిగేకొద్దీ.. ఎవరికీ ఏ దుర్బుద్ధి వచ్చిందో ఏమో..రాను రాను అనుకోని అకార సంఘటనలకు భేద్దాభిప్రాయాలు..ఇరువురి మనసులో ఏదో వెలితి..అయినను ఎప్పటికప్పుడు మరిచిపోతూ జీవనం గడిపేస్తూ..సంతోషంలో మునిగి పొందిన వేళా..ఒక చిన్నమాటకు హద్దులు మీరి విమర్శలు చేసుకొంటూ..మనశాంతి కరువై ఆ దాంపత్య జంటకైనను లేదా సహజీవన జంటలకు నచ్చునివి ఇరువురు చేసుకొంటూ..ఇంకొక్కరికి తెలిసేలా అవకాశమిస్తూ..హెచ్చుతగ్గుల మాటలతో వ్యత్యాసం పెరిగి ఆత్మహత్యలు..హత్యలు..ఇతర చెడు అలవాట్లకు బానిసై వారి వారి జీవితాలను సర్వనాశనం చేసుకొంటుంటారని విమర్శకుడు,విశ్లేషకుడు,కవిబ్రహ్మ, సోషల్ వర్కర్,ఫ్రీలాన్స్ ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్ 'విజయసంకల్పం ప్రసాద్' తెలియజేశారు.వృత్తిరిత్యా వివాహిత,వారి సహభాగస్వామి అలసట నేపథ్యంలో కొంచెం అసహనం,చికాకు,నిర్లక్ష్యంగా వ్యవహరించుకొంటూ..దాంపత్య బంధంలో ఒకరినొకరు అకారణంగా చిన్న చిన్న విషయాలను తారాస్థాయికి తీసుకొనిపోతూ..వారి జీవితాలను అస్తవ్యస్తం చేసుకొంటుండడం ఇటీవల ప్రింట్ మీడియాలో,సినిమాలలో,టీవీ లలో వారి వారి విపరీతాలను చూస్తున్నాం. .తెలుసుకొంటున్నాం.మనిషి జీవితం ఇంతేగా..మనిషి జీవితమూ అంతే..చర్మం కప్పి ఉంచినంత కాలం మనుషులు ఆకర్షణీయంగా కనబడతారు.ఆకర్షణలో చూసేవారు వారిని వివిధ ముద్దు పేర్లతో గుర్తుపడతారు.అది సాధారణ వ్యాపకంతోపాటు మనిషిని మానవణీయతకు దగ్గర చేసే ఆధ్యాత్మిక శక్తి కి అనువుగా రూపాంతరం చేస్తాడు.మనిషి ప్రవర్తన,మానవ ఆలోచనకు అనుగుణంగా ఉంటుంది. కష్టసాధ్యమైనా వైరాగ్యం వైపు మనిషి దృష్టి మరలితే అవాంతరాలు పొందేందుకు పొందుతాడు.మానవ జీవితాలు కొన్ని సందర్భాల్లో అహంకార మమకారాలతో నిండి ఉంటాయి. 'నేను' అనేదే 'ఆత్మ' అని అందరికీ తెలుసు. అందరిలో ఉండే ఆత్మ తరతమ భేదాలు లేనిది.నేను', 'అహంకారం'గా రూపుదిద్దుకుంటే మనిషి సాధనలో కిందకు జారతాడు.సరిచేసుకోకపోతే అహంకారంతో పాటు లోభ కామాలకు వశులై దుర్యోధన రావణులు వినాశనాన్ని కొనితెచ్చుకోక తప్పదని పెద్దలు చెబుతుంటారు. భగవంతుడిచ్చిన దేహం,సంపద తన ప్రయోజకత్వంగా భ్రమపడతాడు మనిషి.వందల్లో ఒకరు తమ శక్తి సామర్థ్యాలు,గొప్పదనం భగవంతుడి అనుగ్రహంగా తెలుసుకుంటారు.తినడం, తాగడం,నిద్రపోవడం, ఉద్యోగ,వ్యవసాయ వ్యాపారాలు,కాలక్షేపన చేయడం మాత్రమే జీవితం కాదు.సేవ ఓ సామాజిక బాధ్యత.దాన్ని స్వీకరించే మహనీయులు సమాజంలో ఇతరులకు మార్గదర్శకులవుతారు.కొందరి దయనీయ జీవితాలు,ఇంకొందరి అదృష్టవంతులలో జ్ఞానజ్యోతులు వెలిగిస్తాయి

కనిపించే భవనాలు, మనుషుల అందచందాలు, సంపద శాశ్వతం కావని, శాశ్వతమైనదేదో తెలుసుకొని దాన్ని సాధించాలన్న కనువిప్పు కలిగినవారు ధన్యులు.ఠ

ఇలా వివిధ తరంగ వ్యాపకాలతో మానవుని జీవన విధానం అహంకారపు జ్వాలలను నియంత్రణ చేసుకొని ఒక్క క్షణం మోపిన అభాండాలను సరిచేసుకొని భగవంతుడిచ్చిన మానవ జన్మకు సార్థకత చేసుకొని లేని అత్యాశలకు, మాయలకు,కారణమే లేని కారణాలతో దూరాన్ని పెంపొందించుకో కుండా.. మత్తుకు,చెడు ఆలోచనలకు తావివ్వకుండా ఆనందం నిలయానికి కేరాఫ్ గా నిలుస్తూ.. చక్కటి అనుబంధంగా మీ జీవన విధానాన్ని నిర్మించుకోవాలని విశ్లేషకుడు, విమర్శకుడు, సోషల్ వర్కర్,ఫ్రీలాన్స్ ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్ విజయసంకల్పం ప్రసాద్ తెలియజేశారు.



ప్రసాద్(ఫ్రీలాన్స్ ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్, కవిబ్రహ్మ, విమర్శకుడు, విశ్లేషకుడు,సోషల్ వర్కర్)

ప్రజాప్రశ్న



# స్టాలిన్ సమావేశానికి వెళ్తామని కేటీఆర్ ప్రకటన

## - మరి రేవంత్ హాజరైతే.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై చర్చించేందుకు 22వ తేదీన చెన్నైలో స్టాలిన్ ఆధ్వర్యంలో జరగనున్న సమావేశానికి హాజరు కావాలని కేటీఆర్ నిర్ణయించారు. డీఎంకే పార్టీకి చెందిన వారు కేటీఆర్ ను కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన కేటీఆర్ స్టాలిన్ కు సంస్కారం ఉంది. ఆహ్వానించారని తాము హాజరవుతామన్నారు. తెలంగాణలో ఇంత వరకూ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు. అయితే డీఎంకే నాయకులు రేవంత్ రెడ్డిని ఢిల్లీలో కలిసి ఆహ్వానించారు. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాలతో కూడిన ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేయాలని స్టాలిన్ అనుకుంటున్నారు. భవిష్యత్ కార్యాచరణ చేపట్టేందుకు జేఏసీలోకి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక ప్రతినిధిని నియమించాలని స్టాలిన్ కోరుతున్నారు. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ సూత్రప్రాయంగా ఇప్పటికే నిర్ణయించిందని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతి తీసుకొని తాను చెన్నై సమావేశానికి హాజరవుతానని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. డీఎంకే కాంగ్రెస్ కూటమిలో కీలక పార్టీ . ఆ పార్టీ సమావేశం ఏర్పాటు చేసి వెళ్లకపోతే కూటమిలో విబేధాలు వస్తాయి. కర్ణాటక తరపున ఉపముఖ్యమంత్రి శివకుమార్ హాజరవుతున్నారు. తెలంగాణ తరపున రేవంత్ రెడ్డి హాజరవుతారా భట్టి విక్రమార్క హాజరవుతారా అన్నది సస్పెన్స్ గా మారింది. ఇద్దరిలో ఎవరో ఒకరు హాజరవుతారని అంచనా చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ హాజరయ్యే సమావేశానికి బీఆర్ఎస్ హాజరవుతాందా లేదా అన్నది సస్పెన్స్ గా మారింది. కేటీఆర్ ఇప్పటికిప్పుడు హాజరవుతామని ప్రకటించి ఉండవచ్చు. కానీ కాంగ్రెస్ పార్టీతో ముఖ్యంగా కాంగ్రెస్ కూటమి పార్టీలతో వేదిక పంచుకోవడం అనేది అనేక రాజకీయ సమీకరణాలకు కారణం అవుతుంది. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయన్న దానికి ఎలాంటి ప్రాతిపదిక లేదని బీజేపీ నేతలు అంటున్నారు. ఉద్దేశపూర్వకంగా ప్రజల్ని రెచ్చగొడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పుడు ఉన్న నిష్పత్తిలోనే సీట్ల కేటాయింపు డీ లిమిటేషన్ లోనే ఉంటుందని చెబుతున్నారు. అయితే జనాభా ప్రాతిపదికగా సీట్లు విభజిస్తారని నమ్ముతూ పోరాటానికి రెడీ అవుతున్నారు. కానీ రాజకీయ అంశాలు ఇందులో ఎక్కువగా ఉంటున్నాయి. ఈ క్రమంలో కేటీఆర్ నిర్ణయం సంచలనాత్మకం అవుతుంది. కాంగ్రెస్ కూటమి పార్టీల సమావేశంలో ఆయన పాల్గొంటే తెలంగాణ రాజకీయాల్లో కీలకమైన మార్పులు వస్తాయి.

# మరింత పెరిగిన హెచ్ఎండీ పరిధి

**హైదరాబాద్ :** హైదరాబాద్ విస్తరణపై ఫోకస్ పెట్టిన రేవంత్ సర్కార్ తాజాగా హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ పరిధిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఊఓఆం స్థానంలో కొత్తగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌ను తీసుకొచ్చింది. హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు చుట్టూ.. తెలంగాణ ముఖచిత్రం మార్చేలా రీజనల్ రింగు రోడ్డు ప్రాజెక్టు పట్టాలెక్కిస్తుండటంతో భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని నగర పరిధిని విస్తరించారు. అందులో భాగంగానే హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం హెచ్ఎండీఏ విస్తీర్ణం 7,257 చదరపు కిలోమీటర్లు ఉంది. 7 జిల్లాలు, 74 మండలాలు, సుమారు 1000 గ్రామపంచాయతీలు, ఎనిమిది కార్పొరేషన్లు, 38కి పైగా మున్సిపాలిటీలు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నాయి. తాజాగా.. మరో 3 వేల చదరపు కిలోమీటర్లు విస్తరస్తూ.. హెచ్ఎంఆర్ పరిధిని 10,472.72 చదరపు కిలోమీటర్లగా నిర్ణయించారు. హెచ్ఎంఆర్ పరిధిలో 11 జిల్లాలు, 104 మండలాలు, 1355 రెవెన్యూ గ్రామాలు ఉండనున్నాయి. ప్రస్తుతం ఉన్న ఊఓఆం పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలు ఉన్నాయి. వీటితో పాటుగా కొత్తగా నల్గొండ, వికారాబాద్, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలను చేర్చారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌లో రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 533 రెవెన్యూ గ్రామాలున్నాయి. అతి తక్కువగా నాగర్‌కర్నూల్ జిల్లాలో మూడు గ్రామాలు మాత్రమే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే హెచ్ఎండీఏ పరిధిలో రెవెన్యూ గ్రామాలు ఉండగా.. వాటికి అదనంగా కొత్త గ్రామాలు హెచ్ఎంఆర్‌లో కలిపారు.జిల్లాల వారీగా గ్రామాలు చూసుకుంటే.. రంగారెడ్డి జిల్లాలో 533, మేడ్చల్-మల్కాజిగిరి163, యాదాద్రి-భువనగిరి 162, సంగారెడ్డి 151, మెదక్ 101, సిద్దిపేట 74, హైదరాబాద్ 64, వికారాబాద్ 54, నల్గొండ 31, మహబూబ్ నగర్ 19, నాగర్ కర్నూల్ 3 గ్రామాలతో కలిపి మె?త్తం 1,355 గ్రామాలు హెచ్ఎంఆర్ పరిధిలో ఉండనున్నాయి. కొత్తగా ఏర్పాటు చేసే హెచ్ఎంఆర్ పరిధితో ఆయా మండలు, గ్రామాల్లో భూములకు రెక్కలు రానున్నాయి. నగర శివారు ప్రాంత భూములకు ఇప్పటికే డిమాండ్ లక్షలు, కోట్లలో ఉండగా.. కొత్తగా చేరే మండలాల్లో భూముల ధరలు ఆకాశాన్ని తాకే ఛాన్స్ ఉంది.

**డబుల్ డెక్కర్ కారిడార్** హైదరాబాద్ నగరం విశ్వనగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. నగరంలో ట్రాఫిక్ ప్రధాన సమస్య కాగా.. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే నగరంలో కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు నిర్మించారు. ఇక ఉత్తర తెలంగాణ ప్రజలు హైదరాబాద్ నగరంలోకి ఈజీగా చేరుకునేందుకు జాతీయ రహదారి 44పై సికింద్రాబాద్ జంక్షన్ ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీఫాం వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు సిద్ధమయ్యారు. సీఎం రేవంత్ ఇప్పటికే ఈ పనులకు శంకుస్థాపన చేశారు.తాజాగా ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. ఈ ఎలివెటేడ్ కారాడార్ నిర్మాణంలో భాగంగా.. బేగంపేట వద్ద సొరంగం నిర్మించాల్సి ఉంది. ఈ టన్నెల్ మార్గం పనులకు ఎయిర్‌పోర్టు అథారిటీ నుంచి తాజాగా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. మొత్తం కారిడార్ పొడవు 5.40 కిలోమీటర్లు కాగా.. ఇందులో టన్నెల్ మార్గం 0.6 కిలోమీటర్లు ఉండనుంది. బోయినపల్లి కూడలి నుంచి బాలంరాయి రోడ్డును కనెక్ట్ చేస్తూ ఈ సొరంగ మార్గం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఎలివేటెడ్ కారిడార్ కోసం ప్రైవేటు ఆస్తులను అధికారులు గుర్తించారు. త్వరలో బాధితులకు నష్టపరిహారం అందజేయనున్నారు. రోడ్డుకు రెండు వైపులా 200 మీటర్ల వరకు వెడల్పు చేయాల్సి ఉంది. దీంతో ఆ మేరకు ఆస్తులను అధికారులు గుర్తించారు. కంటోన్మెంట్‌లో రక్షణశాఖ ఆస్తులను కూడా హెచ్ఎండీఏకు అప్పగించే ప్రక్రియ జరుగుతోంది.కాగా, నేషనల్ హైవే 44పై రూ.1,580 కోట్ల వ్యయంతో ఈ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీ ఫామ్ రోడ్డు వరకు 5.40 కిలోమీటర్ల డబుల్డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్, జేబీఎస్ నుంచి శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డును కలుపుతూ 18.1 కిలోమీటర్ల మేర మరో ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పడనుంది. మేడ్చల్, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ రూట్లలో వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పనున్నాయి. ప్రస్తుతం నగరం నుంచి బయటకు వచ్చి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే 3 నుంచి 4 గంటలకు పైగా సమయం పడుతోంది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్ జాతీయ రహదారి వైపు ప్రయాణికుల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి.

# భౌతిక కామ వాంఛలను తగలబెట్టి ధర్మబద్ధంగా జీవించడమే హోళీ పండగ పరమార్ధం

దేశమంతా హోలీ సంబరాల్లో మునిగి తేలుతుంది. ఫాల్గుణ మాస పౌర్ణమి రోజున హోలీ పండుగను జరుపుకోవడం ఆచారం. పిల్లలు పెద్దలు అనే తేడా లేకుండా ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటు సందడి చేస్తు ఆనందంలో మునిగి తేలుతున్నారు. అసలు హోలీ పండుగ ప్రాముఖ్యత, విశిష్టతను పరిశీలిస్తే, హిందు పంచాంగం ప్రకారం ప్రతి ఏటా ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున హోలీ పండుగను జరుపుకుంటారు. హోలీ పండగను హోళికా పూర్ణిమ లేదా కాముని పున్నమిగా పిలుస్తుంటారు. క్షీరసాగర మధనం నుంచి శ్రీ మహాలక్ష్మి ఉద్భవించిన రోజు కూడా ఇదే కావడంతో హోలీ పండగకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

### హోలీ పండుగకు సంబంధించిన పురాణ గాథ

హోలీ పండగతో హిరణ్య కశ్యపుడు, ప్రహ్లాదునికి మధ్య సంబంధం ఉంది. హిరణ్య కశ్యపుడు మహావిష్ణువు ద్వేషి కాని అతని కుమారుడైన ప్రహ్లాదుడు మహావిష్ణువుకు అపర భక్తుడు. దీంతో ప్రహ్లాదున్ని అంత మొందించాలనే నెపంతో అగ్నితో ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండే వరాన్ని పొందిన హిరణ కశ్యపుని సోదరి హోళికాతో ప్రహ్లాదుడిని తన ఒళ్లో కూర్చోబెట్టుకుని అగ్ని ప్రవేశం చేయమని ఆదేశిస్తాడు. అలా చేస్తే ప్రహ్లాదుడు మరణిస్తాడని హోళికాకు ఎలాంటి ప్రమాదం తలెత్తదని హిరణకశ్యపుడు భావిస్తాడు. కానీ మహావిష్ణువు భక్తుడైన ప్రహ్లాదున్ని అగ్ని ఏమి చేయలేక పోవడంతో సురక్షితంగా బయటికి రావడం, అదే అగ్నిలో పడి హోలీకా దహనం కావడంతో ఈ ఘటనకు సంకేతంగా హోళికా దహనం చేస్తారు.

### కామ దహనం

భౌతిక కామ వాంఛలన్నీ తగలబెట్టి, ధర్మబద్ధంగా జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో కామ దహనం యొక్క పరమార్ధం. మన భారతీయ హిందు సాంప్రదాయ, ఆచార వ్యవహారాలలో పండగలు అనేవి ఆయా పర్వదినానికి సంబంధించి తెలుగు నెలల ఆధారంగా ప్రత్యేక తిథి, నక్షత్రం ప్రకారం వేడుకలు జరుపుకోవడం సంప్రదాయంగా వస్తున్న ఆచారం. ఒక ప్రత్యేకమైన పండుగను ప్రత్యేకమైన రోజు నాడు ఎందుకు జరుపుకోవాలి అనేది విషయం జ్యోతిష్య ఆధారంగా తెలుస్తుంది. ప్రస్తుత హోలీ పండగ అనేది ఎప్పుడు, ఏలా జరుపుకోవాలనే విషయంలో ధర్మసింధు, నిర్ణయసింధు వంటి ప్రామాణిక గ్రంధాల ఆధారంగా వివరణ పరిశీలించి చూడగా, కామదహనం అనేది పాల్గుణ మాస, పౌర్ణిమ రోజు జరుపుకోవాలని నిర్ణయించారు. అందుకనే ఈ పండగకు కాముని పున్నమి అనే పేరు వచ్చింది. ఈ పండగను భారత దేశంలోని అన్ని ప్రాంతల వారు ఆనందంగా జరుపుకుంటారు. పురాణ గ్రంధాల ఆధారంగా పార్వతిదేవి పరమ శివుడిని వివాహం చేసుకోవడానికి శివుని తపస్సును భంగ పరచమని కామ దేవుని సహాయం ఆశిస్తుంది. అప్పుడు కామదేవుడు తపస్సులో ఉన్న పరమశివుడి ఏకాగ్రతను భంగ పరచడానికి అతనిపై పూలబాణం వదులుతాడు. దీంతో పరమశివుడు తన తపస్సుకు భంగం కల్గించినది ఎవరని తన త్రీనేత్ర దివ్యదృష్టితో చూడగా దానికి కారణం కామదేవుడని గ్రహించి తన ముక్కంటిని తెరిచి కామదేవుడి శరీరాన్ని భస్మం చేస్తాడు. దీంతో కామదేవుని భార్య రతిదేవి పరమశివుడి వద్ద కెళ్లి వేడుకోగా తిరిగి కామ దేవుడిని బతికిస్తాడు. పరమశివుడు కామాన్ని దహించిన సంఘటనకు ప్రతీకగా కామదహనం చేయడమనే ఆచారం నేటికి కొనసాగుతు వస్తుంది. సహేతుకంగా గమనిస్తే మనిషిలోని కోరికలను దహింపజేసుకుని మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలనేదే హోలీ పండగలోని అంతరార్ధం.

### రంగులు చల్లుకోవడంలోని అంతర్యం

హిరణ్య కశ్యపుడి చెల్లెలు అయిన హోలిక రాక్షసి చనిపోవడం వల్ల ఆమె బాధల నుంచి విముక్తి పొందడంతో ప్రజలు సంతోషంగా ఒకరిపై మరోకరు రంగులు చల్లుకొని తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తు హోలిక మహోత్సవాన్ని జరుపుకోవడం ఆచారంగా మారింది. ఆ హోలిక మహోత్సవం నాటి నుంచి నేటి వరకు కొనసాగిస్తు ప్రజలు ఒకరిపై మరోకరు రంగులు చల్లుకొని ఆనందోత్సవాల మధ్య హోలీ సంబురాలను జరుపుకోవడం విశేషం.

### హోళీ పండగ నేపద్యంలో పాటించాల్సన జాగ్రత్తలు

హోలీ పండగ నేపద్యంలో చిన్నారులు, యువతీ యువకులు, పెద్దలు రంగుల విషయంలో జాగ్రత్తలు పాటించక పోతే ప్రమాదం తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వాస్తవానికి పూర్వం సహజ సిద్ధ రంగులైన.. హెన్నా, పసుపు, కుంకుమ, చందనం, బుక్క గులాలు, మోదుగ పూలతో తయారు చేసిన రంగులు, టమాట గింజలతో తయారు చేసిన పొడిని పూసుకునే వారు. వీటి వల్ల చర్మానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. అంతేకాకుండా చర్మ వ్యాధుల నుంచి ఈ రంగులు రక్షణ కల్పిస్తాయి. కానీ ప్రస్తుతం మార్కెట్లో లభించే రంగుల్లో ప్రమాధకర రసాయణాలు వాడుతుండడంతో ఇవి మన చర్మానికి, కళ్లకు హాని కల్గిస్తాయని అందుకే హోలీ ఆడే ముందు తగు జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంది. హోలీ ఆడేముందు శరీరమంతా నూనె రాసుకోవాలి. జుట్టుకు నూనె పట్టించాలి. ఒకవేళ శరీరంపై గాయాలేవైనా ఉంటే, ఆ గాయాలపై బ్యాండెజ్ వేసుకోవడంతో రంగులు గాయాన్ని చేరవు. ఒకవేళ సహజమైన రంగులతోనే హోలీ ఆడినా సరే, ఈ జాగ్రత్తలు పాటించాలి. ఒకవేళ ముఖంపై దద్దుర్లు, తామర వంటివి ఉంటే గనుక, మొదట సంబంధిత ఆయింట్మెంట్, ఆ తరువాత నూనెను రాసుకోవాలి. ఆడ, మగ ఎవరైనా సరే, మొదట సన్‌స్క్రీన్ లోషన్‌ను రాసాక, నూనె రాసుకోవాలి

### కళ్లల్లో రంగులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

హోలీ పండగ నేపద్యంలో రంగులు నేరుగా కళ్లకు చేరకుండా మొఖానికి కళ్లజోడు ధరిస్తే మంచిది. రంగులు కళ్లపై పడకుండా, జాగ్రత్తగా ఆడుకోవాలి. సాధారణంగా కాటన్ దుస్తులు ధరించి హోలీ ఆడుకోవాలి. కొన్ని రంగుల వల్ల అలెర్జీ వచ్చే అవకాశం ఉంది. అలాంటి సమయంలో వెంటనే నీటితో శుభ్రం చేసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.



**హోలీ పండుగ శుభాకాంక్షలతో**
**రవికుమార్ సంతోజు**
**బడంగ్ పేట్, రంగారెడ్డి (జిల్లా)**

# అక్రమ దందాతో అధికారులకు బెదిరింపులు


**కరీంనగర్ :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మెట్ పల్లి మండలాల్లో గత కొంత కాలంగా అక్రమ ఇసుక రవాణాతో పాటు భూమి సెటిల్మెంట్ దందాలు చేస్తూ ఎదిరించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించిన ముగ్గురిని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రెండు సెల్ ఫోన్లు, 80 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.మీడియా సమక్షంలో వారిని చూపించి మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మెట్ పల్లి మండలం రాజేశ్వరరావు పేట కు చెందిన రెంజర్ల అజయ్, మెట్ పల్లి కి చెందిన బత్తుల భరత్, జెట్టి లక్ష్మణ్ ముగ్గురు ముఠాగా ఏర్పడి అక్రమ దందాకు తెరలేపారు.నిందితులు మెట్‌పల్లిలో అక్రమంగా ఇసుక రవాణా చేయడమే కాకుండా సెటిల్మెంట్ దందాలు చేస్తూ అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేసి జల్సాలు చేశారు. చెప్పినట్టు ఎవరైన వినకపోతే వారిపై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించి అందిన కాడికి దండుకునేవారని పోలీసులు తెలిపారు.గత నెల ఫిబ్రవరి 12న రేంజర్ల అజయ్.. రాజేశ్వరరావు పేటలో అక్రమంగా మొరం రవాణా చేస్తుండగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డీఈఈ లక్కంపల్లి అరుణోదయ కుమార్ అడ్డుకున్నారు. అజయ్ ఈ విషయాన్ని రమేష్ కు ఫోన్ ద్వారా చెప్పగా రమేష్ అక్కడికి చేరుకొని అరుణోదయ కుమార్ ను దూషించాడు.అక్రమ రవాణాను అడ్డుకున్న అరుణోదయ్ కుమార్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించడంతో అతను అక్కడి నుండి పారిపోయాడు. ఆ తర్వాత అరుణోదయ కుమార్ కు బత్తుల భరత్ ఫోన్ చేసి, కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించాడు.కేసు పెట్టకుండా ఉండాలంటే మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో భయపడ్డ అరుణోదయకుమార్ ఫోన్ ఫే ద్వారా రెండుసార్లు మొత్తం 1,10,000 రూపాయలు పంపించాడు. 40,000 నగదు ఇచ్చాడు.

అయినప్పటికీ, ఇంకా 1,50,000 ఇవ్వాలని అధికారిపై ఒత్తిడి తీసుకురావడంతో, ఉదయ్ కుమార్ ఇబ్రహీపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇబ్రహీంపట్నం శివారులోని గండి హనుమాన్ వద్ద ముగ్గురిని అరెస్టు చేసినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో విలేకరిగా చలామణి అవుతూ అమాయకుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ప్రభుత్వ అధికారులపై నిరాధరమైన ఆరోపణలు చేస్తున్న గట్టేపల్లి రాజశేఖర్ అనే వ్యక్తిని మెట్ పల్లి పోలీసులు చేశారు. కళానగర్ కు చెందిన గట్టేపల్లి రాజశేఖర్ గత కొంత కాలంగా ఆర్ ఆర్ న్యూస్ పేరిట విలేకరి ముసుగులో అమాయక ప్రజలు, వ్యాపారులు, ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నాడనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సిఐ నిరంజన్ రెడ్డి ప్రకటించారు.ప్రస్తుతం అరెస్ట్ అయిన ముగ్గురితో ఈ విలేకరి అక్రమ దందాలకు పాల్పడమే కాకుండా బ్లాక్ మెయిల్ కు పాల్పడంతో చీటింగ్ కేసు నమోదు చేసి అధికారులను బెదిరించడం పై చట్ట పరంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎవరైనా అక్రమ దందాలకు పాల్పడినా, బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరించినా పోలీసులను ఆశ్రయిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నిజాం నిరంకుశపాలనకు, పెత్తందారి వ్యవస్థకు, వెట్టిచాకిరిలకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన గొప్ప విప్లవవీరుడు అనభేరి ప్రభాకర్ రావు

## - నేడు ఆయన వర్ధంతి

నిజాం నిరంకుశపాలనకు, పెత్తందారి వ్యవస్థకు, వెట్టిచాకిరిలకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన గొప్ప విప్లవవీరుడు మన అనభేరి ప్రభాకర్ రావు, కొందరి చావు చరిత్రకు ప్రాణం పోస్తది... త్యాగానికి చిరునామగా నిలుస్తది. స్ఫూర్తిగా నిలిచి గుండే గుండేను తట్టిలేపి ఉద్యమాలకు ఊపిరిపోస్తది. ఎదురు తిరగడం.. తుపాకీ గొట్టానికి ఎదురేగడం.. రొమ్ములు నిక్కబొడిచి దమ్ముంటే కాల్చురా..? అని గర్జించడం వీరులకు మాత్రమే సాధ్యమైతది. అనుభవించాడనికి అన్ని ఉన్న విద్య నేర్పిన విజా&జనంతో పేదలకోసం ... సాయుధ పోరాటం చేసి తొలి అమరుడైన అనభేరి ప్రభాకర్ రావు 76వ వర్ధంతి నేడు. 15 ఆగస్టు 1910 లో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలేపల్లి గ్రామంలో ఓ తిరుగుబాటు జెండా పుట్టింది. అణచివేయబడుతున్న జనం కోసం ఓ ఉద్యమ కెరటం ఉదయించింది. ఆ జెండే అనభేరి ప్రభాకర్ రావు. ప్రభాకర్ రావు ఇంటిపేరు అనభేరి.. చేసింది రణభేరి. వెంకటేశ్వర్ రావు దేశ్ ముఖ్ , రాధాబాయిల గారాల బిడ్డ అనభేరీ ప్రభాకర్ రావు. ఈయన భార్య పేరు సరళాదేవి. వీరికి నాలుగురు సంతానం. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన అనభేరి.. మచిలీపట్నం హిందూ హైస్కూల్ లో ప్రాథమిక విద్యను , హైదరాబాద్ చాదర్ ఘాట్‌లో హైస్కూల్ విద్యను , నిజాం కాలేజిలో ఇంటర్ పూర్తి చేసి బనారస్ లోని కాశీ విద్యపీఠ్ లో ఉన్నత విద్యనభ్యసించారు. పై చదువులకు బనారస్ వెళ్లొచ్చిన అనభేరి సక్కగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం బాటపట్టిండు.
దొరల పేరు చెబితే ఆ రోజుల్లో ఊళ్లన్ని వణికిపోయేవి. కానీ అనభేరీ ప్రభాకర్ రావు దొర పేరు చెబితే మాత్రం చేతులెత్తి దండంపెట్టేవారు. ఇప్పటికి అనభేరి అంటే అదే ప్రేమ అదే గౌరవం. దొర అని పిలుచుకునే అనభేరి ప్రభాకర్ రావు ప్రజల మనిషి అయ్యిండు. నైజాం అరాచాకాలను ఎదురించే మొనగాడైండు. వెట్టిచాకీరి , బానిసత్వాలను తన ఇంట్లో నుంచే సంస్కరించిన ప్రభాకర్ రావు .. రైతులకు సుంఖం నుంచి విముక్తి కలిగించిండు.గుండెల పుట్టిన మంట గూట్లే ఉండనియ్యదంటరు. కడుపుల సల్ల కదలకుండ సుఖపడే ఇంట్ల పుట్టినా.. గుండెలో చదువు రగిలించిన స్వేచ్ఛ నినాదం అనభేరిని కుదురుగా ఉండనియ్యలేదు. సదువు పూర్తి చేసుకొని ఇంటికివచ్చిన అనభేరి కుటుంభాన్ని విడిచి నేరుగా తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం బాటపట్టిండు. అజా&జతంలోకి వెళ్లిన అనభేరి ఊరూరా దొరల గడీలపై దాడులు చేసి దస్తావేజులను దగ్ధం చేసిండు. విప్లవ కెరటమై నైజాం సర్కారును గజ్జుమనిపించాడు. అయితే 1948 మార్చి 14న ద్రోహులు అనభేరి కదిలికల గురించి నిజాం సైన్యానికి సమాచారం అందించడంతో.. రజాకార్లు , నిజాం సైన్యం భోజనం చేస్తున్న అనభేరి టీంపై కాల్పులకు దిగింది. కాల్పులను ప్రతిఘటిస్తూ హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గుట్టల్లోకి వెళ్లింది. కానీ దురదృష్టం వెంటాడింది... అనభేరి ప్రభాకర్ రావు ఈ కాల్పుల్లో వీరమరణం పొందిండు. ప్రభాకర్ రావుతో పాటు మరో 12 మంది ఉద్యమకారులు చనిపోయారు. అనభేరి ప్రభాకర్ రావు మరణం రజాకార్లు.. నిజాం సైన్యానికి కొండంత సంతోషాన్నిచ్చింది. అనభేరి మరణం తరువాత ఆయన కోటును మరణసూచకంగా ఓ చెట్టుకు వేలాడదీసిన నిజాం సైన్యం షేర్ మరగయారే.. అంటూ నినాదాలు చేశారు. ఉద్యమకారులను ఊళ్లోకి తీసుకొచ్చి సమూహిక దహనం చేశారు. అనభేరి రణం ఆగిపోవడంతో పేదలు ఉద్యమకారులు కన్నీరు మన్నీరైండ్రు. అనేక మంది ఉద్యమకారులు యేండ్లకొద్ది అనభేరి ప్రభాకర్ రావు స్ఫూర్తిగా ఉద్యమం కొనసాగించారంటే అనభేరి ఉద్యమం ప్రజల్లో ఎంత ప్రభావం చూపిందో అర్థం చేసుకోవచ్చు. అందుకే ఉద్యమకారులంతా అనభేరి గుర్తుగా




గ్రామంలోని గుట్టవద్ద అనభేరి సమాధిని నిర్మించారు. ఇక్కడే ప్రతియేడు అనభేరి జయంతి , వర్ధంతులను నిర్వహిస్తున్నారు.

# ఆర్మూర్‌లో ఎండిపోతున్న పంటలు

**నిజామాబాద్ :** యాసంగి ప్రారంభం నుండి రైతులను కష్టాలు వెంటా డుతున్నాయి. పంటల సాగుకు ప్రకృతి సహకరించకపోవడం తో పాటు, ప్రభుత్వం నుండి వచ్చే పంట సాయం కూడా అందక పోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. అప్పులు తెచ్చి పంటలు సాగు చేస్తే, సాగునీరందక పూర్తిగా పంటలు ఎండిపో వడంతో మేతగా మారాయి. మెట్ట ప్రాంత మైన కోనరావుపేట మండలంలో ప్రధాన పంట సాగు వారి కావడంతో, ఎక్కువగా సాగు చేసేందుకు ఆసక్తి చూపారు.ముఖ్య జలవనురులైన మల్కపేట ప్రాజెక్టుతో పాటు నిమ్మ పెల్లి మూల వాగు ప్రాజెక్టు లపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. రిజర్వాయర్ నిర్మాణం పూర్తయినప్పటికీ ఆశించిన స్థాయిలో నీటి నిలువలు లేకపోవ డంతో పూర్తిగా భూగర్భ జలాలు అడుగంటి పోయి, బోరు బావులు, బోరు మంటు న్నాయి. వాటిపై ఆధారపడి సాగు చేయగా, వాటికి సరిపడా నీరు అందకపోవడంతో మొలకెత్తి దశలోనే ఎండిపోయే పరిస్థితి దాపురించింది.వరి పంట పొలాలను పశువులకు,మేకలకు మేతగా రైతులు వదిలిపెట్టారు. గంపెడాశతో వరి పంటలు సాగు చేస్తే, సాగునీరు లేక ఎండిపోవడంతో, పెట్టుబడులు మీద పడే పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిడ్ మానేరు లో ఆశించినంతగా నీటి నిల్వలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంతో పూర్తిస్థాయిలో మలకపేట రిజర్వాయర్ను నింపడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రాజెక్టులో నీటి నిలువలు ఉంటే బోరు బావులలో పెరిగి, వరి పంట పొలాలకు సాగినీరు అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సాగునీరు లేక నిజామాబాద్ మల్కపేట, కనగర్తి, వెంకట్రావుపేట గ్రామాల్లో వరి పంట పొలాలు పూర్తిస్థాయిగా ఎండిపోయాయి. నిజామాబాదులో వరి పంటను కాపాడుకునేందుకు రైతులు వాటర్ ట్యాంకులతో నీటిని అందిస్తున్నారు. రెండు ఎకరాలు ఎండిపోయింది. యాసంగి పంటపై ఎంతో ఆశతో వరి పంట సాగు చేస్తే సాగునీరు లేక పూర్తిగా ఎండిపోయింది. పంటపై పెట్టిన పెట్టుబడులు మీద పడతాయని భయంతో వాటర్ ట్యాంకులతో నీటిని పట్టిస్తున్నామని, అయినప్పటికీ ఎండ తీవ్రతలు ఎక్కువ ఉండడంతో పంటకు నీరు అందడం లేదు. ఎండిపోయిన పంటలను గుర్తించి ప్రభుత్వం పరిహారం అందించి రైతులను ఆదుకోవాలి.
కొండం మోహన్ రెడ్డి, రైతు నిజామాబాద్

## బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో

# సరిహద్దు బోర్డులు ఏర్పాటు



**కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్)** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ప్రజల సౌకర్యార్థం, స్థానికులకు పోలీస్ స్టేషన్ సరిహద్దుల గురించి అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో బాలానగర్ సిఐ నరసింహ రాజు పోలీసు స్టేషన్ అధికార పరిధిలను సూచించే బోర్డులను ఏర్పాటు చేశారు.గురువారం, బాలానగర్ ఏసీపీ హనుమంతరావు చేతుల మీదుగా ఐడిపిఎల్ కూడలిలో ఈ బోర్డులను ప్రజల అవసరార్ధం ప్రారంభించి.అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ బోర్డుల ఏర్పాటుతో ప్రజలకు తమ ప్రాంతం ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందో తెలుస్తుంది. దీనివల్ల వారు తమ సమస్యలను సంబంధిత పోలీస్ స్టేషన్లో త్వరగా పరిష్కరించుకోవచ్చు" అని అన్నారు.అనంతరం సిఐ నరసింహరాజు మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ స్టేషన్ పరిధి గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యమన్నారు. దీనివల్ల నేరాలు తగ్గుతాయి,ప్రజలకు పోలీసులకు మధ్య సంబంధాలు మెరుగుపడతాయి" అని పేర్కొన్నారు.ఈ బోర్డులపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలు, వీధులు, కూడళ్ల వివరాలతోపాటు పోలీస్ స్టేషన్, అధికారుల ఫోన్ నెంబర్లు సమకూర్చమన్నారు. ఈ బోర్డులు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.కార్యక్రమంలో ఎస్సైలు రాంనారాయణ, సరళ, ఏఎస్ఐ ప్రభాకర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

**- మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి**



నందిగామ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ విప్, స్థానిక తంగిరాల సౌమ్య ఆదేశానుసారం రామన్నపేటలోని ఫిల్టర్ బెడ్ లను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని క్లోరినేషన్ ప్రక్రియను ఎల్లప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని నందిగామ పట్టణానికి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని రామన్నపేట నుండి నందిగామ మధ్యలో ఉన్న పైప్ లైన్ మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని త్రాగునీరు సకాలంలో సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ బాబు , చిన్న వెంకటేశ్వరరావు, రంగారావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం పోలీసు ఔట్ పోస్ట్

**జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**



విజయనగరం (ప్రశ్న న్యూస్)భోగాపురం మండలంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణ పనులకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వర్కర్లు, స్థానిక ప్రజల మధ్య విభేదాలు తలెత్తకుండా ప్రజలకు పోలీసు సేవలు అందుబాటులో ఉండే విధంగా రెడ్డి కంచేరు గ్రామంలో పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేశామని మార్చి 13న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. రెడ్డి కంచేరు గ్రామంలో నిర్మించిన పోలీసు ఔట్ పోస్టును ఎస్పీ వకుల్ జిందల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం నిమిత్తం వివిధ రాష్ట్రాల నుండి వర్కర్లు, టెక్నీషియన్స్ వచ్చారన్నారు. వీరికి అవసరమైన వస్తువులు కొనుగోలు నిమిత్తం రెడ్డి కంచేరు గ్రామంలోకి వెళ్ళే సమయంలో స్థానికంగా వాడే తెలుగు భాష రాక, స్థానికులతో గొడవలు జరిగేవన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గాను పోలీసు బీటు, పెట్రోలింగ్ తరుచూ నిర్వహించేవారమన్నారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత విస్తృతం చేయాలనే ఉద్దేశ్యంతో జీఎంఆర్ మరియు ఎల్ అండ్ టి సహకారంతో పెట్రోలింగ్ వాహనం, పోలీసు ఔట్ పోస్టు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇకపై పోలీసుల సహకారం ఎప్పుడు అవసరమైన స్థానిక ప్రజలు, పనుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుండి వచ్చేవారు ఔట్ పోస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ వకుల్ జిందల్ కు జీఎంఆర్ ప్రతినిధులు స్వాగతం పలికారు. ఔట్ పోస్టు ను, పెట్రోలింగ్ వాహనాలను ఎస్పీ వకుల్ జిందల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ గ్రూపు వైస్ ప్రెసిడెంట్ రామరాజు, సిడిఓ ఎం.కోటేశ్వరరావు, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, భోగాపురం సిఐ ఎన్.వి.ప్రభాకరరావు, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, ఎస్సై పాపారావు, స్థానిక ప్రజలు, జీఎంఆర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా హెూలీ పండుగ జరుపుకోవాలి

**జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు**

**ఎస్పీ మహేశ్వర రెడ్డి**



శ్రీకాకుళం( ప్రశ్న న్యూస్) హెూలీ పండుగ సంధర్భంగా జిల్లా ప్రజలు రంగులు హెూలీ పండుగ ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలి అని ఎస్పీ మహేశ్వర రెడ్డి గురువారము ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు ఎస్పీ మహేశ్వర రెడ్డి జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హెూలీ పండుగ సందర్భంగా ప్రజలు ఎటువంటి గొడవలు అల్లర్లు సమస్యలు జోలికి వెళ్లకుండా ఈ వేడుకలు జరుపుకోవాలని.బహిరంగ ప్రదేశాలులో అసభ్యకరంగా ప్రవర్తించరాదని,ఆకతాయి చర్యలకు పాల్పడరాదుని పేర్కొన్నారు.హెూలీ పండుగ సందర్భంగా కలుషితమైన, ప్రమాదకరమైన రంగులు వినియోగించవద్దని పర్యావరణ హితమైన రంగులు మాత్రమే వాడాలని ఎస్పీ సూచించారు. మత సామరస్యాన్ని పాటిస్తూ సోదరభావంతో పండుగ జరుపుకోవాలన్నారు. ద్విచక్ర వాహన దారులు సైలెన్సర్ లను తొలగిస్తూ అతివేగం, అధిక శబ్దంతో వాహనాలు నడిపిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలు ప్రవర్తనపై జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

## మహిళలకు భరోసాగా నిలిచిన చంద్రన్నకు మహిళ లోకం జేజేలు

**టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి ( ప్రశ్న న్యూస్)మహిళల సాధికారితకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిన్న అసెంబ్లీలో మహిళలకు ఒక అన్నగా, ఒక కుటుంబ పెద్దగా ఇచ్చిన భరోసా కు మహిళలందరి తరఫున దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మహిళను తన సొంత కాళ్లపై నిలబడే విధంగా ఆర్థిక పరిపుష్టతకు, కుటుంబానికి అండగా నిలబడే విధంగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో మన కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు సీఎం ప్రకటించడం మనకెంతో శుభపరిణామం. ఈ ఏడాది కాలంలో 1,75,000 మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్న లక్ష్యంతో ప్రపంచంలోని అత్యున్నత సంస్థలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మహిళల ఆర్థిక పరిపుష్టితకు ఆనాడు బీజం వేసిన డ్వాక్రా సంఘాల అడుగులు నేడు మహిళల భరోసా కు బాసటగా నిలిచాయి. అదే స్ఫూర్తితో ప్రతి కుటుంబంలో మహిళలకు అండగా ఆర్థిక బలం చేకూర్చేందుకు అనేక కార్యక్రమాలను రూపకల్పన చేస్తున్నామన్నారు. ఇప్పటికే మన తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలకు అన్న ఎన్టీఆర్ ఆస్తిలో సమాన వాటా ఇచ్చారు. ఇక అభివృద్ధిలో కూడా పోటీపడే విధంగా ముందుకు వెళుతున్నట్లు అందుకు ప్రభుత్వం అండదండలు అందిస్తుందని తెలియజేయడం మన మహిళా లోకానికి గొప్ప వరంగా చెప్పవచ్చు. మహిళల రక్షణతో పాటు మహిళలకు అన్ని విధాల ప్రభుత్వం చేదోడు వాదోడుగా ఉండడం మనం గెలిపించుకున్న ప్రభుత్వానికి మన కలలను సహకారం చేయడం గొప్ప వరంగా చెప్పవచ్చు. మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు ఆలోచనల నేపద్యమే మహిళలు ఆర్థిక బలంగా భరోసాగా మాలాంటి మహిళలకు రాజకీయాలలో సముచితస్థానంగా డాక్టర్ లక్ష్మీ అభివర్ణించారు. రాబోయే కాలంలో శాసనసభ స్థానాల పునర్విభజన తర్వాత 75 మంది మహిళలు శాసనసభ్యులుగా ఉంటారని కూడా చంద్రబాబు చెప్పడం మాలాంటి యువ మహిళా నేతలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని డాక్టర్ లక్ష్మీ అన్నారు. అందుకే మహిళలను చంద్రబాబు స్ఫూర్తితో కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ఆదరించి ముందుకు వెళ్లాలని ఆమె కోరారు. దర్శి ప్రాంతంలో కూడా మహిళా సాధికారతకు, మహిళా రక్షణకు తాను ఎప్పుడు కట్టుబడి ఉంటానని మహిళలకు అండదండగా ఒక మహిళగా, ఒక డాక్టర్ గా మీ బాధను నా బాధగా మీ కుటుంబ బిడ్డగా వెన్నుదన్నుగా నిలుస్తానని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ తెలిపారు.

## హెూళీ పండుగను శాంతియుత వాతావరణం లో నిర్వహించుకోవాలి

**- పట్టణ ప్రజలకు హెూళీ పండుగ శుభాకాంక్షలు**

**- భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ పవిత్ర హెూళీ పండుగను ప్రజలు, యువత ప్రశాంతంగా, శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హెూళీ పండుగ రంగులు మీ అందరి జీవితాలను ప్రకాశవంతం చేసి, హృదయాల్లో ప్రేమ, ఆప్యాయతలు నింపాలని ఆకాంక్షిస్తూ పట్టణ ప్రజలందరికీ"హెూళీ పండుగ శుభాకాంక్షలు"తెలియజేశారు.

## మున్సిపల్ కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



కోతగూడెం (ప్రశ్న న్యూస్) నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ సుజాత ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఆమెకు పూల బొకేలు అందించి శాలువాలు కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ సమస్యలను వివరిస్తూ వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో కోతులు, కుక్కల బెడద తీవ్రంగా ఉందని, తక్షణం వాటిని పట్టించి సుదూరంగా విడిచి పెట్టించాలని, రాజీవ్ పార్క్ లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాన్నారు. రానున్న తీవ్ర ఎండాకాలం దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీలో అన్ని బస్తీలలో వార్డులలో మంచినీటి సమస్య ప్రజలకు రాకుండా చూడాలని, కిన్నెరసాని మంచినీళ్లను ప్రతిరోజు టైం ప్రకారంగా ప్రజలను అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిధులు మంజూరు చేసి పెండింగ్ లో ఉన్న వివిధ వార్డుల్లో రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపట్టాలని, అన్ని వార్డులు బస్తీలలో ఇంటి నెంబర్లతో కూడిన నేమ్ బోర్డులు, కరెంటు పోల్స్, ప్రమాద భరితంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ల తొలగింపు తదితర సమస్యలను పరిష్కరించి కొత్తగూడం మునిసిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని చెప్పారు. సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్, సెంటర్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, మాజీ కౌన్సిలర్లు బాలిశెట్టి సత్యభామ, మసూద్, పరమేష్ యాదవ్, తలుగు అనిల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు , బాలిశెట్టి సుందర్ రాజ్, పీతాంబరం, బాలప్రసాద్, సుందర్ లాల్ కోరి, పల్లపు వెంకటేశ్వర్లు, బోసు, బండి రాజు గౌడ్, పాసి, జానీ పాషా, వాణి రెడ్డి, హైమావతి, పల్లపు వెంకటేశ్వర్లు, అమడగాని జయప్రకాశ్, హరి, రాజేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎస్సై నరేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదుగు జోగారావు



**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** కొత్తగూడెం ట్రాపిక్ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ, అభివృద్ధి చెందుతున్న ద్వితీయ శ్రేణి పట్టణంలో ఎలాంటి ట్రాపిక్ సమస్యలు లేకుండా, ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించే విధంగా, ప్రతి వాహనదారులకు అవగాహన కల్పించడమే కాక పేదలు, అనాధ పిల్లల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేస్తూ మన్ననలు, అధికారుల ప్రశంసలు పొందుతున్న ఎస్సై నరేష్ ను డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కలిసి పూల బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రోగనిర్ధారణలో ల్యాబ్ టెక్నిషియన్ల కృషి అద్వితీయం



**అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్)** అత్యంత భయంకరమైన పరిస్థితులకు ఎదురొడ్డి ప్రమాధకర వైరస్, బాక్టీరియాలతో ప్రత్యక్షంగా పోరాడుతు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంలో అవిశ్రాంతంగా పనిచేస్తున్న ల్యాబ్ టెక్నిషియన్ల కృషి అభినందనీయమని రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రం సీనియర్ లాబ్ టెక్నిషియన్ రవికుమార్ సంతోజు అన్నారు. ల్యాబ్ టెక్నిషియన్స్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతు, ఆరోగ్య సంరక్షణలో ల్యాబ్ టెక్నిషియన్ల కృషి, ఖచ్చితత్వం, అంకితభావాన్ని గుర్తించి, వారి వృత్తి ధర్మాన్ని గౌరవించడమే ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవ ప్రదాన ఉద్దేశమని అన్నారు. మైక్రోబయాలజిస్ట్ హరిక మాట్లాడుతు ప్రధానంగా వైద్యశాఖలో ల్యాబ్ టెక్నిషియన్లది ఎంతో భాధ్యతాయుతమైన పాత్ర అని అన్నారు. ల్యాబ్ టెక్నిషియన్ సంగం సుధాకర్ మాట్లాడుతు అరోగ్య సంరక్షణలో ల్యాబ్ టెక్నిషియన్ల పాత్ర అద్వీతీయమని, వైద్య రంగంలో వారి అంకితభావం, ఖచ్చితత్వం ఎంతో ముఖ్యమైనవి కాగా ఇవి నిర్దిష్టమైన రోగ నిర్ధారణలు, చికిత్సలకు గణనీయంగా దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు. వై.వి. లక్ష్మినారాయణ, ఫారుక్, రాధిక, అలీం, ఏ. సుధాకర్, సాయి, రవి, ప్రదీప్, నరేష్, స్వప్న, కల్పణ, జ్యోతి, రాణీబాయి తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలో హెూళీ సందడి




అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో ల్యాబ్ సిబ్బంది ఒకరి పై మరోకరు రంగులను చల్లుకుని ఘనంగా హెూళీ వేడుకలను జరుపుకున్నారు. క్షయ నిర్మూలనే లక్ష్యంగా భయంకర పరిస్థితులలో క్షయ నిర్ధారణ పరీక్షలు చేస్తు ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం నిర్విరామంగా పనిచేస్తున్న ల్యాబ్ సిబ్బంది హెూళీ వేడుకల్లో పాల్గోని సందడి చేసారు. హెూళీ నేపద్యంలో శుక్రవారం సెలవు ఉన్నందున గురువారం నాడు సాయంత్రం రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలో ల్యాబ్ సిబ్బంది రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ సంతోజు, హరిక, రాధిక, యస్.సుధాకర్, అలీం, ఏ. సుధాకర్, రవి, ప్రదీప్, సాయి, స్వప్న, జ్యోతి. కల్పన తదితరులు పాల్గోన్నారు.

## జర్నలిస్టుల అసోసియేషన్ భవనాన్ని జర్నలిస్టుల సౌకర్యార్థం మాత్రమే, ఇతరుల అవసరాలకు కాదు

"జర్నలిజం అంటే ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళ కదలిక అన్నారు ప్రజా కవి కాళోజీ నారాయణరావు.

-జర్నలిస్టులది సామాజిక స్పృహ కలిగిన బాధ్యత, నిజాన్ని నిర్భయంగా చెప్పే వృత్తి ధర్మం.

-సమాజంలో కోట్ల మందిని కదిలించి చైతన్యం చేసే సాధనం జర్నలిజం.

-ప్రజా స్వామ్య వ్యవస్థ నాలుగు మూల స్తంభాల్లో ఫోర్త్ ఎస్టేట్ కూడా"



జగిత్యాల(ప్రశ్న న్యూస్) ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేర్చేది, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చే పాత్రికేయులే జర్నలిస్టులు. అలాంటి జర్నలిస్టుల సౌకర్యార్థం ప్రభుత్వ స్థలంలో, ప్రభుత్వ నిధులతో జగిత్యాల పట్టణ తహసీల్ చౌరస్తాలో గల ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో నిర్మించిన జర్నలిస్టు అసోసియేషన్ల భవనాన్ని వాణిజ్య అవసరాలకు వాడొద్దని టిడబ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్. జైపాల్ అన్నారు.టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ద్యావర సంజీవ రాజు, టిడబ్ల్యూజేఎఫ్ అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ల సమక్షంలో సమావేశం నిర్వహించారని తెలిపారు.గతంలో కూడా ఇదే జర్నలిస్ట్ ల భవనం విషయంలో కొన్ని ఆటంకాలు ఎదురైతే అప్పటి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లగా ప్రభుత్వ స్థలంలో, ఎమ్మెల్యే సమకూర్చిన నిధులతో నిర్మించిన జర్నలిస్ట్ అసోసియేషన్ ల భవనాన్ని అన్ని సంఘాల పాత్రికేయులు వారివారి సమావేశాలు, కార్యక్రమాలకు సమిష్టిగా వినియోగించుకోవాలని సూచించినట్లు ఆయన తెలిపారు.జర్నలిస్ట్ యూనియన్, అసోసియేషన్ లకు అతీతంగా కేవలం పాత్రికేయులు వారి సంఘాల కార్యక్రమాలకు, సమావేశాలకు మాత్రమే వినియోగించుకొనేలా చూడాలని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో జర్నలిస్ట్ ల సంక్షేమం, హక్కుల సాధనకోసం అహర్నిశలు పనిచేస్తూ ఎన్నో ఉద్యమాలు జరిపిన జర్నలిస్టులకు తగిన న్యాయం చేయాలని రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ద్యావర సంజీవ రాజు తెలిపారు. ఈకార్యక్రమంలో టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర దళిత జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు కట్కూరి మల్లేష్, ఫెడరేషన్ జిల్లా నాయకులు మేన్నేని రవీందర్ రావు, అముద లింగారెడ్డి, మేన్నేని శ్రీనివాస రావు, మాకు రాజలింగం, రేణికుంట శ్రీనివాస్, రాగం రమేష్, అనంతుల కాంతారావు, మాణిక్యం గంగాధర్,వీర్ల కిషన్ రావు, జవ్వాజి శంకర్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.



# మాటల మర్మం ఏమిటో?

అచ్చ తెలుగందం శ్రీలీల బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తూ కార్తీక్ ఆర్యన్ సరసన 'ఆషికీ-3' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా దీపావళికి విడుదల కానుంది. అయితే అరంగేట్రం చిత్రంతోనే ఈ భామ బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్‌లో ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నది. ఇటీవల కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది. తాజాగా 'ఐఫా' వేడుకల్లో కార్తీక్ ఆర్యన్ తల్లి చేసిన వ్యాఖ్యలు డేటింగ్ వార్తలు నిజమనే భావన కలిగించేలా ఉన్నాయి. 'ఐఫా' వేడుకలో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ 'మీకు కాబోయే కోడలు ఎలా ఉండాలనుంటున్నారు' అని ప్రశ్నించారు. ఓ మంచి డాక్టర్ మా ఇంటి కోడలిగా రావాలన్నది మా అందరి అభిమతం అంటూ కార్తీర్ ఆర్యన్ తల్లి సమాధానమిచ్చింది. శ్రీలీల మెడిసిన్ చదివిన విషయం తెలిసిందే. దీంతో ఆమెను ఉద్దేశించే కార్తీక్ ఆర్యన్ తల్లి ఆ వ్యాఖ్యలు చేసిందని సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. ఆ మాటల వెనక మర్మమేమిటో తెలియాలంటే తారలిద్దరిలో ఎవరో ఎవరో స్పందించాల్సిందేనని అభిమానులు అనుకుంటున్నారు.



# పార్కింగ్ కోసం 30కోట్లు

నాటి యువతరం కలలరాణి కాజోల్ ఇప్పుడు బీ టౌన్‌లో చర్చనీయాంశంగా నిలిచారు. తన అయిదు కార్ల పార్కింగ్ కోసం 30కోట్లతో ఆమె ఓ స్థలాన్ని కొనుగోలు చేయటమే ఈ చర్చకు ప్రధాన కారణం. బాలీవుడ్ కథనాల ప్రకారం భారత్ రియాలిటీ వెంచర్స్ అనే రియల్ ఎస్టేట్ కంపెనీ నుంచి 4వేల 365 గజాల రిటైల్ స్తలాన్ని, గజానికి 65వేల 940 రూపాయలు చెల్లించి కాజోల్ కొనుగోలు చేశారట. అది కూడా కేవలం తన అయిదు కార్ల పార్కింగ్ కోసం. ఈ వార్త సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. సినీ వర్గాల్లో అయితే.. చర్చనీయాంశమైంది. ప్రస్తుతం కాజోల్ పలు వెబ్ సిరీస్‌లో నటిస్తూ బిజీగా ఉన్నారు. ఆమె నటించిన 'మా' అనే సినిమా జూన్ 7న విడుదల కానుంది.

## తెలుగువారికి నన్ను దగ్గర చేసిన చిత్రం

# 'యుగానికి ఒక్కడు' : కార్తీ




తమిళ నటుడు కార్తీ నటించిన క్లాసిక్ చిత్రాలలో 'యుగానికి ఒక్కడు' (తమిళంలో 'ఆయిరత్తిల్ ఒరువన్') ఒకటి. సెల్వరాఘవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని డ్రీమ్ వ్యాలీ కార్పొరేషన్ బ్యానర్‌పై ఆర్. రవీంద్రన్ నిర్మించారు. కార్తీ, రీమా సేన్, ఆండ్రియా జెరెమయ్యా ప్రధాన పాత్రల్లో నటించారు. హిస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రం 2010లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. ఇక ఇదే సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నటుడు కార్తీ. అయితే ఇదే సినిమాను దాదాపు 15 ఏండ్ల సంవత్సరాల తర్వాత మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. మార్చి 14న ఈ చిత్రం రీ రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా రీ రిలీజ్ ప్రమోషన్స్‌లో పాల్గోన్నాడు కార్తీ. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. నన్ను తెలుగువారికి దగ్గర చేసిన చిత్రం యుగానికి ఒక్కడు. నేను ఎన్నో సినిమాలు చేసిన కూడా యుగానికి ఒక్కడు చిత్రం నా కెరీర్‌లో టాప్‌లో ఉంటుంది. దాదాపు 3 ఏండ్లు పగలు రాత్రి కష్టపడి చేసిన సినిమా అది. ఇది బాక్సాఫీస్ ట్రెండ్ సెట్టర్. ఈ మూవీ మ్యూజిక్ పరంగా కావచ్చు, సౌండ్ ఎఫెక్ట్స్, విజువల్ ఎఫెక్ట్స్ ఇలా అన్ని విభాగాలలో సత్తా చాటింది. ఈ సినిమాలో వచ్చిన ఎవర్రా మీరంతా అనే డైలాగ్ ప్రస్తుతం ఒక ట్యాగ్‌లైన్‌గా మారిపోయింది. అందరూ థియేటర్‌కి వెళ్లి సినిమాను ఎంజాయ్ చేయడంటూ కార్తీ చెప్పుకోచ్చాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 1279 14వ శతాబ్దం, మరియు 2010 మూడు వేర్వేరు కాలాల్లో జరిగే కథను చూపిస్తుంది. కథ ప్రధానంగా చోళ సామ్రాజ్యం చుట్టూ తిరుగుతుంది. 1279లో చోళ రాజు తన రాజ్యాన్ని ప్రజలను, సంపదను పాండ్యుల నుంచి కాపాడేందుకు తన కుమారుడిని తన ప్రజలను రహస్య స్థలానికి పంపిస్తాడు. అయితే కనిపించకుండా పోయిన చోళుల జాడని వెతకడానికి కార్తీతో పాటు శాస్త్రవేత్తలు పాండ్య వంశానికి చెందినవారు ఒక ప్రమాదకరమైన ప్రయాణం చేపడతారు. అయితే వీరు వెళ్లే క్రమంలో ఎదురైన ప్రమాదాలు ఏంటి. వీరందరూ చివరికి చోళుల జాడను కనిపెడతారా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ

పైకి కనిపించేంత అందంగా సినిమా తారల జీవితాలుండవు అనేది దగ్గరగా చూసిన వారికే తెలుస్తుంది. ఒక్కసారి సినిమాకు సైన్ చేశాక.. పారితోషికం అందుకున్నాక.. ఇక ఆ సినిమాకోసం ఎంతైనా కష్టపడాల్సిందే. పాత్రలో ప్రాణం పోసేందుకు ఎంతకైనా తెగించాల్సిందే. అందులో హీరోయిన్లేం మినహాయింపు కాదు. గర్భం దాల్చి కూడా యాక్షన్ సన్నివేశాల్లో నటించిన కథానాయికలు ఉన్నారు. అందుకు ఉదాహరణే దీపికా పదుకొణ్, అలియాభట్. నిండు గర్భంతో సినిమా ప్రమోషన్స్‌కు కూడా వారు హాజరైన విషయం తెలిసిందే. ప్రస్తుతం వారినే అనుసరిస్తున్నది మరో బాలీవుడ్ భామ కియారా అద్వానీ. ప్రస్తుతం కైరా గర్భవతి. కానీ విశ్రాంతి తీసుకునే పరిస్థితి లేదు. ఆమె చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి. అందులో ఒకటి 'వార్ 2' కాగా, రెండోది కన్నడ సినిమా 'టాక్సిక్'. రెండూ భారీ మాస్ సినిమాలే. రెండింటిలో ఆమె యాక్షన్ సీన్స్‌లో నటించాల్సివుంది. ఈ రెండు సినిమాల్లోని తన పార్ట్‌ని పూర్తి చేయాల్సిన బాధ్యత కూడా ప్రస్తుతం ఆమెపై ఉంది. అందుకే.. గర్భం దాల్చి కూడా షూటింగుల్లో పాల్గొంటున్నది కియారా. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ 'ఇది చాలా సెన్సిటీవ్ ఇష్యూ. కానీ తప్పదు. నా ఒక్కదాని కోసం సినిమా ఆగదు కదా. ఇది కోట్లతో ముడిపడ్డ విషయం. అందుకే షూటింగ్ చేస్తున్నా. కానీ నా నిర్మాతలు నన్ను పసిపాపలా చూసుకుంటున్నారు. యాక్షన్ సీన్స్‌లో కూడా నాకు ఇబ్బంది లేకుండా ప్లాన్ చేస్తున్నారు. సెట్‌లో ఓ డాక్టర్.. ఓ అంబులెన్స్.. ఎమర్జెన్సీ చికిత్సకు అవసరమైన సరంజామా.. ఇవన్నీ నాకోసం ఏర్పాటు చేశారు. అందుకే భయం లేకుండా షూటింగ్‌లో పాల్గొంటున్నా. ఈ విషయంలో నా నిర్మాతలకు థ్యాంక్స్ చెప్పకుండా ఉండలేకపోతున్నా..' అంటూ ఆనందం వెలిబుచ్చారు కియారా అద్వానీ.

## జిమ్ వీడియోతో మెంటలెక్కిస్తున్న అనసూయ..

# కావాలనే వీడియో షేర్ చేసిందా?



అందాల ముద్దుగుమ్మ అనసూయ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. చూడ చక్కని అందం, కావల్సినంత టాలెంట్‌తో అనసూయ ప్రేక్షకులకి మంచి కిక్ ఇస్తుంటుంది. యాంకర్‌గా కెరీర్ ప్రారంభించిన అనసూయ ఇప్పుడు నటిగా ఓ వెలుగు వెలుగుతుంది. అనుసూయకు జబర్దస్త్ మంచి క్రేజ్‌ను సంపాదించి పెట్టగా, ఇప్పుడు ఆమె కోసమే కొందరు దర్శకులు కథలు రాస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఈ అమ్మడు సోషల్ మీడియాలోను తెగ రచ్చ చేస్తుంటుంది. ఇంక అనసూయకి వివాదాలు కూడా కొత్త కాదు. బహిరంగంగానే ముద్దులు, హగ్గులు, బికినీలతో రచ్చ చేస్తూ నెటిజన్ల ఆగ్రహానికి గురవుతూ ఉంటుంది.హీరో విజయ్ దేవరకొండతో వివాదం టాలీవుడ్ హాట్ టాపిక్‌గా మారింది. తనని విమర్శించిన వారికి అదే రీతిలో ధీటుగా సమాధానం ఇచ్చే ఈ బ్యూటీ ఇటీవలి కాలంలో తెగ చర్చనీయాంశంగా మారిపోతూ ఉంటుంది. తన మీద నెగటివ్ గా కామెంట్ చేసే వారికి తనదైన శైలిలో బుద్ధి చెబుతూ ఉంటుంది అనసూయ. సోషల్ మీడియా వేదికగా తనకూ తన ఫ్యామిలీకి సంబంధించిన ఫోటోలు వీడియోలు పంచుకోవడం అనసూయ హాబి. తాజాగా ఈ ముద్దుగుమ్మ వర్కవుట్ చేసే వీడియోని షేర్ చేసింది.

## ఓటీటీలోకి బ్రహ్మా ఆనందం.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!



కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ 'బ్రహ్మా ఆనందం' ఈ సినిమాకు ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహించగా.. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటించాడు. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు బ్రహ్మానందం, రాజా గౌతమ్ నటనకు ప్రశంసలు అందుకుంది. తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంద. ప్రముఖ ఓటీటీ వేదిక ఆహాలో ఈ చిత్రం మార్చి 14 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నిర్వహాకులు ప్రకటించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బ్రహ్మ అలియాస్ బ్రహ్మానందం (రాజా గౌతమ్) ఒక రంగస్థల నటుడు. చిన్నప్పుడే తన తల్లిదండ్రులను కోల్పోయి, స్వార్థంతో కూడిన జీవితాన్ని గడుపుతూ, నాకు నేనే సరిపోతాను అన్నట్లుగా ఒంటరిగా బతుకుతుంటాడు. ఎప్పటికయిన పెద్ద నటుడు అవ్వాలనే కోరికతో జీవిస్తుంటాడు. అయితే తన కలలను సాకారం చేసుకునే క్రమంలో తన గురువు సాయంతో దిల్లీలో జరగనున్న కళారంగ్ మహోత్సవంలో నాటకం వేసే అవకాశాన్ని అందిపుచ్చుకుంటాడు. అయితే ఈ నాటకంలో పాల్గోనాలి అంటే రూ.6 లక్షలు చెల్లించాలని నిర్వాహకుడు షరతు పెడతాడు. దీంతో ఆ డబ్బు ఎలా అయిన సంపాదించాలని బ్రహ్మ ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమవుతాడు. ఇదే టైంలో వృద్ధాశ్రమంలో ఉంటున్న తన తాత మూర్తి అలియాస్ ఆనంద రామ్మూర్తి (బ్రహ్మానందం) బ్రహ్మను కలుస్తాడు. కోదాడ సమీపంలో తన పేరు మీద ఆరు ఎకరాల భూమి ఉందనీ, తాను చెప్పిన విధంగా చేస్తే ఆ ఆస్తిని తనకు ఇస్తానని బ్రహ్మకు చెబుతాడు. ఈ మాటలతో బ్రహ్మను గ్రామానికి తీసుకెళ్తాడు మూర్తి. అక్కడికి చేరిన తర్వాత ఏం అయ్యాంది? మూర్తి నిజంగా ఆ భూమిని బ్రహ్మకు ఇచ్చాడా? దానికి అతను విధించిన నిబంధనలు ఏమిటి? మూర్తి వృద్ధాశ్రమంలో ఎందుకు ఉంటున్నాడు? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

# వెలకట్టలేనివి పారిశుద్ధ కార్మికుల సేవలు

## - జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ బాబు




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్ )** పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివని అంబర్ పేట సర్కిల్ 16 డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ బాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉజ్వల సాంస్కృతిక, సామాజిక, స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పారి శుద్ధ కార్మికులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం తెలంగాణ భాష సంస్కృతి శాఖ సౌజన్యంతో రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మారుతి దివాకర్ బాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పరిశుద్ధ కార్మికుల సేవలు అపురూపమైనవన్నారు. పరిశుద్ధ కార్మికులు ఉదయం నుంచి తమ విధులు నిర్వర్తించి నగరాన్ని అందంగా తీర్చిదిద్దడానికి వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని వారిని గౌరవించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ గత కొద్ది కాలంగా ఉజ్వల సంస్థ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతిభావంతులను గుర్తించి వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. మహిళ దినోత్సవం సందర్భంగా ఉజ్వల సంస్థ సఫాయి కార్మికుల సేవలను గుర్తించి వారిని సన్మానించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అంబర్ పేట్ డివిజన్ అధ్యక్షుడు సిద్దార్థ ముదిరాజ్, సంస్థ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పాద కాలనీలో C.C రోడ్ల నిర్మాణం చేపట్టాలి

### సిపిఎం నాయకులు పార్టీ డిమాండ్.



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపాలిటీ పరిధిలోని శ్రీపాద కాలనీలో ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేసి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పేదలు శ్రీపాద కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు ఇక్కడ కనీసం మట్టి రోడ్లు కూడ లేవని వర్షాకాలంలో మోకాళ్ళ మంటి బురదలో నడవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు మంథనిలో భవంతులు మరియు ధనవంతులు వున్న చోట రోడ్డుమీద రోడ్డు వేస్తూ ప్రైవేట్ వెంచర్లలో రోడ్లు వేస్తూ కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న పాలకులు అత్యంత పేదలు ఉండే శ్రీపాద కాలనీ ప్రజలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు ప్రభుత్వాలు మారిన ప్రజల సమస్యలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి శ్రీపాద కాలంలో సిసి రోడ్లు వేసి స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పేదలను కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గొర్రెంకల సురేష్ , బావు రవి విరుగురాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## హెూలీ పండుగను ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో సురక్షితంగా జరుపుకోవాలి

### - పరిచయంలేని వ్యక్తులపై బలవంతంగా రంగులు చల్లినా, గొడవలు సృష్టించినా కఠిన చర్యలు తప్పవు

### - జిల్లా ఎస్పీ : మహేష్ బి. గితే



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** హెూలీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో, సురక్షితంగా జరుపుకోవాలని రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం,పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం,బలవంతంగా రంగులు చల్లినా, గొడవలు సృష్టించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ హెూలీ వేడుకల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని,జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని. యువకులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేసినా,చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకొని వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. హెూలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అదిక నీటి ప్రవాహం,లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని సూచించారు. పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేసినా,గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా,ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, మహిళలను వేదింపులకు గురిచేసినా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని,తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన జనరంజకంగా పాలన




**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వంపాలన మహిళలకు ఆర్థిక ఆర్థిక అభ్యున్నతి కృషి చేస్తుందని మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ స్వరూప ఒక్క ప్రకటనలో తెలిపారు. మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పడిగే స్వరూప నియమకయ్యారు. నియామకమైన పడిగే స్వరూప నియామక పత్రం మహిళ స్టేట్ అధ్యక్షురాలు సునీత రావు చేతుల మీదగా జిల్లా అధ్యక్షురాలు అవుసుల భవాని చేతుల మీదగా గాంధీభవన్ నియామక పత్రాన్ని అందుకున్నట్లు ఆమె చెప్పారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ నాయకులు మాజీ మల్కాజిగిరి శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు డీసీసీ అధ్యక్షుడు అంజనేయులు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవానికి ధన్యవాదాలు తెలిపారు.

## అంతర్జాతీయ ఉత్తమ సూపర్ ఉమెన్ లెజెండ్ అవార్డు అందుకున్న..!

### తాజా మాజీ సర్పంచ్ గోదావరి వెంకటరాములు




**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ తాజా మాజీ గ్రామ సర్పంచ్ తిరునగరి గోదావరి వెంకట రాములు కు అరుదైన అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా తాజా మాజీ గ్రామ సర్పంచ్ గోదావరి వెంకటరాములు మాట్లాడుతూ శ్రీ కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రవీంద్రభారతిలో జరిగిన మహిళ దినోత్సవ వేడుకల్లో సూపర్ ఉమెన్ లెజెండ్ అవార్డును అందుకున్న గోదావరి వెంకటరాములను సర్టిఫికెట్ ప్రధానం చేసి వారిని శాలువతో పూలమాలతో ఘనంగా సత్కరించిన శ్రీ కొమ్మూరి చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ గోదావరి వెంకట రాములు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉత్తమ అవార్డు రావడం చాలా గర్వంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు ఈ అవార్డు ప్రధానం చేసిన శ్రీ కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నమని వారు తెలియజేశారు .

## అంతర్జాతీయ సూపర్ లెజెండ్ ఉత్తమ అవార్డు అందుకున్న

### తాజా మాజీ సర్పంచ్ గోదావరి వెంకటరాములు

**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామ తాజా మాజీ గ్రామ సర్పంచ్ తిరునగరి గోదావరి వెంకటరాములు కు అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా సందర్భముగా రవీంద్ర భారతి లో అంతర్జాతీయ సూపర్ లెజెండ్ అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా కిష్టాపూర్ మాజీ సర్పంచ్ గోదావరి వెంకటరములు మాట్లాడుతూ తల్లి దండ్రులు మన ఇంట్లోనుండే మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలని అన్నారు. తల్లిదండ్రులు మగ పిల్లలకు ఇచ్చే స్వేచ్ఛను ఆడపిల్లలు ఇస్తూ మంచి విద్యను అందించాలన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమన్నారు. మాహిళలు ఈ రోజులలో తాము ఎందులోనూ తక్కువ కాదన్నా విషయాన్ని నిరుపించుకుంటున్నారని తెలిపారు. మహిళలు వంటింటికీ పరిమితము అనేది అనాటి పద్దతి, కానీ మహిళల్లో అపారమైన శక్తి సంపద ఉంది, అశక్తిని సమాజం ముందు అవిష్కరించాల్సిన భాద్యత మహిళల పైనే ఉంటుందన్నారు. మహిళా సాధికారతకు చదువు చాలా ముఖ్యం, పురుషులతో పాటు మహిళలను సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. మహిళా ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతలతో పాటు సంసార బాధ్యతలు కూడా ఈ రెండింటినీ సమానంగా పెనవేసుకుని ముందుకు వెళుతున్న మహిళలు అభినందనీయమని కొనియాడారు. మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి మహిళ వారి కుటుంబానికి వెన్నుముక వంటి వారని అన్నారు. మాహిళలు సామజిక, అర్థిక, రాజకీయ, క్రీడారంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. మాహిళలు నిర్భయంగా వుండాలన్నారు. సమాన అవకాశాలు, స్వేచ్ఛ అందించగలిగినప్పుడే మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారు. మహిళ ఆత్మగౌరవం కోసం మరియు అభ్యున్నతి కోసం ప్రతీ ఒక్కరు పని చేయడమే నిజమైన నాగరికతగా భావించాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు క్రమశిక్షణ నేర్పవలసిన బాధ్యత తల్లిదండ్రులపై గురువులపై ఉందన్నారు. మహిళలు ఆపద సమయాల్లో అధైర్యపడకుండా, వెంటనే డయల్ 100 కు సమాచారం అంధించాలని, ఆడపిల్లలు మహిళలలు ఎల్లపుడూ అప్రమత్తంగా వుండాలని అన్నారు. ఎల్లవేళలా పోలీసువారు అందుబాటులో వుంటారని ఇట్టి విషయంలో ఆడపిల్లలు మహిళలు భయపడనవసరం లేదని కిష్టాపూర్ మాజీ సర్పంచ్ గోదావరి వెంకటరాములు అన్నారు.

## జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** హెూలీ పండుగ ప్రేమకు, సమానత్వానికి ప్రతీకని, ఈ రంగుల పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందించేలా మారాలని, ఈ పండుగను ఆనందంగా, భద్రతతో, సంప్రదాయాలను పాటిస్తూ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. జిల్లా ప్రజలు, తమ కుటుంబ సభ్యులు సంతోషంగా, ఆరోగ్యంగా, సురక్షితంగా హెూలీ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలు హెూలీ ఆడిన తదుపరి బావులు, వాగులు, చెరువులు, గోదావరిలో స్నాలాలకు వెళ్ళొద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముక్యంగా చిన్న పిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్లకుండా తల్లితండ్రులు నియంత్రణ, పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు.

## దాతృత్వం చాటిన సర్పంచ్ దంపతులు

### ప్రజల దాహార్తి కోసం చెగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ఏర్పాటు

### చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు ల పెల్లిరోజు సందర్భంగా బహూకారణ



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** దాతృత్వం చాటి ప్రజల దాహార్తి కోసం చెగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు లు గురువారం బహుకరించారు. ఆ ఆది దంపతులకు ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు ధన్యవాదములతో పాటు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాన ధర్మాలు దాతృత్వాన్ని పెంపొందించి, సమాజానికి మేలు చేస్తాయాన్నారు. ప్రతి నిత్యం ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి వస్తున్న వారికే గాకుండా దాహార్తిఅవసరంలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా సహాయం చేసిన స్వర్ణలత భాగ్య రాజ్ ల పెళ్లిరోజు తీపి గుర్తుగా ఏర్పాటు చేశారు. దాతృత్వ ద్వారా సమాజానికి సహాయపడటం ద్వారా దాన ధర్మాలు చేయవచ్చు అనే దానికి చక్కటి తార్కాణం అని అన్నారు. అందరూ చేస్తారు కానీ స్వర్ణలత భాగ్య రాజ్ లుకలకాలం గుర్తుండేలా చలి కాలం లో వేడి నీరు, ఎండా కాలంలో చల్ల నీరు వచ్చే డిస్పెన్సెర్ యంత్రాన్ని బహుకరించిన అందరి మనసులు హృదయాలు దోచుకున్నారు. దాన ధర్మాలు చేయడం ద్వారా పుణ్యాలు లభిస్తాయనే సత్ సంకల్పంతో ఈ మంచి సేవలు అందించే గొప్ప మనసున్న మంచి మనసులు అని వారి సేవలను కొనియాడారు. దానం చేసే వ్యక్తి దానం స్వీకరించే వ్యక్తి అని ఆలోచించకుండా సమాజానికి మేలు చేస్తుంది అనే విశ్వాసం తో నమ్మకంతో చేసిన గొప్ప పని అన్నారు. దానం చేయడం ద్వారా సకల శుభాలు చేకూరతాయి, మనశ్శాంతి లభిస్తుందనే సదుద్దేశ్యంతో సేవా చేసి తరించాడని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో చెగుంట తహసీల్దార్ నారాయణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్.రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భారత్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్యశ్రీ. సర్వేర్ రవీందర్.శ్రావణ్.రాజేష్. ప్రవీణ్. గాంధీరాజ్. రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న సేవలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే





**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే గురువారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ని దర్శించుకునేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్థితో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారి కళ్యాణ మండపంలో అర్చుకులు వేదోక్త ఆశీర్వాదం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు. ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్,ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత చారి ఉన్నారు.

## వెంటనే ఉప్పల్ నియోజకవర్గ సమస్యలు తీర్చండి

### పెండింగ్ పనులకు నిధులు విడుదల చేయాలి

### జోనల్ కమిషనర్ నీ కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్( ప్రశ్న న్యూస్)** ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తూ అవి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం కొరకు నిధులను మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ స్పందించి వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్ గౌడ్, గీత ప్రవీణ్ ముదిరాజ్, శిరీష సోమ శేఖర్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇలా ఎస్పీని కలిసిన టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బాబాసాహెబ్ గితే ను గురువారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సన్మానించి, శివుడి ప్రతిమను,మీడియా డైరీ ని అందజేశారు.

## మెటఫండ్ కంపెనీ క్రిప్టో బిజినెస్

# రూ.70 లక్షల ఘరానా మోసం

**-లక్షల్లో మోసపోయామంటూ బాధితుల ఆందోళన**

**-సమయం ఇస్తే డబ్బులు చెల్లిస్తానంటూ బాధితులకు నిందితుడి హామీ**

**-పోలీసులకు ఫిర్యాదు చేయకుండానే వెనుతిరిగిన బాధితులు**



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాలలో ఈజీ మనీ కోసం కొంతమంది కేటుగాళ్లు ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారు. ప్రస్తుతం లక్షలలో లాభాలు అంటూ క్రిప్టో కాయిన్ పేరుతో వందల కోట్ల అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకుంటూ అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని డబ్బుల ఎరచూపి కోట్లు దోచుకుంటున్నారు కేటుగాళ్లు. దొరికినప్పుడు నామమాత్రపు కేసులతో అధికారులకు కావలసింది ఇచ్చి తిరిగి యదేచ్ఛగా అదే దందం ప్రారంభిస్తున్నారు కొంతమంది. జగిత్యాలలో క్రిప్టో బిజినెస్ పేరుతో సుమారు రూ.70 లక్షల వరకు రాకేశ్ అనే వ్యక్తి పెట్టుబడి పెట్టించి మోసం చేశాడని బాధితులు ఆందోళన చేపట్టారు. జగిత్యాలకు చెందిన రాకేశ్ తమతో మెటఫండ్ అనే కంపెనీలో పెట్టుబడి పెట్టించాడని బాధితులు ఆరోపిస్తున్నారు. తమతో రూ.7 లక్షలు పెట్టించాడని, మిగతా కొందరితో రూ.70 లక్షల వరకు పెట్టుబడులు పెట్టించారని వారు వాపోయారు. పెట్టుబడి పెట్టిన డబ్బులు తిరిగి రాకపోవడంతో వారంతా రాకేశ్ ను నిలదీశారు. దాదాపు 8 నెలలుగా రేపు, మాపు అంటూ తిప్పించుకుంటున్నాడని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు బాధితులు కొందరు రాకేశ్ ఇంటి వద్దకు వెళ్లగా, అతను లేకపోవడంతో వారంతా ఆందోళన చేపట్టారు. దీంతో రాకేశ్ కుటుంబ సభ్యులు 100కు డయిల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడకు చేరుకుని ఫిర్యాదు ఇవ్వాలని బాధితులకు సూచించారు. విషయం తెలియడంతో రాకేశ్ వెంటనే బాధితులతో మాట్లాడాడు. కొంత సమయం ఇస్తే డబ్బులు మొత్తం తిరిగి ఇస్తానని హామీ ఇవ్వడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు ఇవ్వకుండానే వెళ్లిపోయారు. డబ్బులు అడిగినప్పుడల్లా ఇలానే రాకేశ్ దాటవేస్తూ వస్తున్నాడని బాధితులు ఆరోపించారు. అయితే బాధితులు ఫిర్యాదు చేయకపోవడంతో దీనిపై ఇంకా కేసు నమోదు కాలేదని తెలిపారు.

## జగిత్యాల పట్టణంలో

# కలుషిత నీరు సప్లై

**- త్రాగునీరు రంగు మారడంతో భయాందోళన ప్రజలు**

**- ఈ నీరు తాగితే రోగాలు తప్పవని ఆందోళన**

**- అధికారుల నిర్లక్ష్యంతో కదలిషితమవుతున్న తాగునీరు**



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జగిత్యాల పట్టణ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు ఇస్లాం పురల లో గత కొన్ని రోజులుగా మున్సిపల్ ఆధ్వర్యంలో సరఫరా చేస్తున్న త్రాగునీరు రంగు మారి సరఫరా కావడంతో ప్రజలు త్రాగడానికి ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ స్పందించి తగిన చర్యలు తీసుకోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని ప్రజలు కోరారు.జగిత్యాల మున్సిపల్ కమిషనర్ చిరంజీవి ఈ విషయాన్ని తెలుసుకొని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా చూస్తామని తెలిపారు.

# తెలంగాణ రేషన్ కార్డులపై బిగ్ అప్‌డేట్

## - పాతకార్డులకు కాలం చెల్లినట్టేనా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసింది. ఇప్పటి వరకు రేషన్ కార్డుల పంపిణీ కోసం ఉన్న అడ్డంకి తొలగిపోయింది. దీంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. త్వరలోనే కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి గుడ్ న్యూస్ చెప్పనుంది. తెలంగాణ ప్రభుత్వం కొత్త కార్డుల పంపిణీకి చర్యలు ప్రారంభించింది. క్యూఆర్ కోడ్‌తో ఉన్న కొత్త స్మార్ట్ కార్డులను ప్రజలకు ఇవ్వబోతోంది. ప్రజా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత తీసుకొచ్చేందుకు ఈ క్యూర్ కోడ్‌తో ఉన్న కార్డులు ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు. వివిధ రకాల డిజైన్‌లను అధికారులు ప్రభుత్వానికి సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి చూసి ఫైనల్ చేసిన డిజైన్‌ను ఫైనల్ చేస్తారు.

### - పూర్తైన రేషన్ కార్డు దరఖాస్తుదారుల ఫిల్టరేషన్

తెలంగాణలో కొత్త కార్డుల కోసం లక్షల దరఖాస్తులు వచ్చాయి. అందులో అనర్హులను వేరు చేసి కొన్నింటిని ప్రభుత్వం ఫైనలైజ్ చేసింది. వాళ్లకు మొదట క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త రేషన్ కార్డులు ఇవ్వనుంది. అనంతరం ఇప్పటికే కార్డులు కలిగిన 90 లక్షల మందికి కూడా కార్డులు మార్చనుంది. అందరికీ స్మార్ట్ కార్డు మాదిరి కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

### - కొత్త రేషన్ కార్డుల కోసం టెండర్లు

మార్చి మొదటి వారం నుంచే కొత్త కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ప్లాన్ చేసింది. దీనికి ఎమ్మెల్సీ కోడ్ అడ్డంకిగా మారింది. కానీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పంపిణీ చేయాలని భావించారు. అయితే తొలిసారిగా క్యూఆర్ కోడ్ ఉన్న స్మార్ట్ కార్డులు ఇస్తున్నందున ప్రక్రియ ఆలస్యమైంది. అందుకే స్మార్ట్ కార్డుల



కోసం టెండర్లు పిలిచింది ప్రభుత్వం. ఇందులో పాల్గొనే కంపెనీలు మార్చి 25 వరకు టెండర్లు వేయవచ్చు. ప్రీబిడ్డింగ సమావేశం మార్చి 17 నిర్వహిస్తారు. ఇది ఖరారు అయిన తర్వాత రేషన్ కార్డుల పంపిణీపై క్లారిటీ వస్తుంది.

### - కొత్త కార్డులు మహిళల పేరుతోనే

కొత్తగా వచ్చే స్మార్ట్ కార్డులు ఇంట్లో ఉండే మహిళల పేరుతోనే వస్తాయి. కార్డుపై ఆమె ఫోటోను ముద్రిస్తారు. ఒకవైపు సీఎం ఫోటో ఉంటుంది. మరోవైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఫోటో చిన్నగా ఉంటాయి. పెద్ద ఫోటో కార్డు యజమానురాలదే ఉంటుంది.

### - ప్రతి కార్డుపై క్యూఆర్ కోడ్

ఈ కార్డులకు క్యూఆర్ కోడ్ ఇంటిగ్రేషన్ ఉంటుంది. దీన్ని రేషన్ దుకాణాలలో స్కాన్ చేసినప్పుడు కుటుంబం సభ్యుల వివరాలు ఉంటాయి. ఆ రేషన్ కార్డు ఏ షాపు పరిధిలోకి వస్తుందో కూడా తెలుస్తుంది. ఈ రేషన్ కార్డుల కోసం అధికారులపై అధికారులు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేశారు. రాజస్థాన్, కర్ణాటక, హర్యానా, గుజరాత్‌లో అమలులో ఉన్న విధానాలు పరిశీలించారు. వాటిలో ఉత్తమమైన పద్దతులు గురించి తెలుసుకున్నారు. వాటిని ఇక్కడ అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇప్పుడు తీసుకొస్తున్న కొత్త కార్డులతో పంపిణీలో పారదర్శకత మెరుగుపడుతుంది. ప్రక్రియ కూడా వేగవంతం అవుతుంది. మోసాలు జరిగే అవకాశాలు తగ్గుతాయి. దుర్వినియోగానికి అవకాశం ఉండదని అధికారులు అంటున్నారు.

## బీఆర్ఎస్ అహంకారం

# ఇంకా తగ్గలేదు

**- మంత్రి సీతక్క**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ నేతలకు దళిత స్పీకర్ పై గౌరవం లేదు. దళిత స్పీకర్ కాబట్టే నువ్వు అంటూ సంభిందిస్తున్నారు. దళిత స్పీకర్ కాబట్టే ఏకవచంతో పిలుస్తున్నారు. గతంలో గవర్నర్ నరసింహన్ ఉన్నప్పుడు ఆయన కాళ్ళు మొక్కేవాళ్ళు. బీఆర్ఎస్ నాయకులకు మహిళా గవర్నర్ అంటే గౌరవం లేదు. ఆదివాసీ రాష్ట్రపతి అంటే గౌరవం లేదు. బీఆర్ఎస్ నాయకుల అహంకారం ఇంకా తగ్గడం లేదని అన్నారు.

# జిఎల్ఆర్ "243"పై

# హైడ్రా రంగనాథుని కన్ను

**-సామాన్యులు ఫిర్యాదుతో కదులుతున్న హైడ్రా యంత్రాంగం**

**తెలంగాణ రాష్ట్రంలో చెరువులు,కుంటలు,బావులు,**

**ప్రభుత్వ సంస్థలు కబ్జా కాకుండా చూడడమే హైడ్రా**

**మొదట్లో వ్యతిరేకించిన ప్రజా ప్రతినిధులు,ప్రజలు.ఇప్పుడు**

**వారే హైడ్రా కార్యాలయానికి లైన్ కడుతున్నారు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ.ఇది రాష్ట్రంలో రాజధాని జంటనగరాల్లో విపత్తు నిర్వహణ అలాగే ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు అయిన హైడ్రా.గత కొన్ని నెలలు క్రితం హైదరాబాద్ జంట నగరాల్లో నివసించే పేద నిరుపేద మధ్య తరగతి కుటుంబాల్లో హైడ్రా వణుకుతో పాటు అన్ని తుడిచి పెట్టింది.ఇక మరో విషయం ఏమిటంటే గద్దలాంటి పెద్దలు రియల్ ఎస్టేట్ ముసుగులో చెరువులు కుంటలు బావులు యదేచ్ఛగా కబ్జా చేసి వెంచర్లు చేశారు.అయాకులైన మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఉద్యోగులు పైస పైసా కూడా పెట్టి మిగితాది బ్యాంకు లోన్ ద్వారా చిరాస్థలు కొనుగోలు చేశారు.ప్రభుత్వ ఆదేశాలు మేరకు హైడ్రా యంత్రాంగం దూకుడు పెంచి నిర్మాణాలు తొలగింపు కార్యక్రమం చేపట్టారు.ఇలా జంటనగరాల్లో నే కాకుండా జిల్లాలో కూడా వదలని హైడ్రా.రాష్ట్ర మంత ఓ చూట్టూ చూడుతున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ.విరామం లేకుండా చిన్న పెద్ద ఫిర్యాదు తెడా లేకుండా స్పందిస్తున్న హైడ్రా కమీషనర్ రంగనాథన్.ఈ నేపథ్యంలో నిన్న గురువారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న కొహిమామ్ దుర్గా వద్ద జిఎల్ఆర్ "243"ని సందర్శించారు హైడ్రా కమీషనర్ రంగనాథన్.సికింద్రాబాద్ డివిజన్, రెవెన్యూ డివిజన్ అధికారితోపాటు తిరుమల గిరి మండల్ సర్వేయర్ వేంకటేశ్వర్ ని జిఎల్ఆర్ "243" పై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.వాస్తవానికి ఈ స్థలం ఏ క్యాటగిరిలోకి వస్తుందన్నారు.స్థానిక రెవెన్యూ అధికారులు "బి టూ"క్లసిఫేక్షన్ లో ఉన్నట్లు, ఏదేమైనా స్థానిక కొహిమామ్ దుర్గా నిర్వాహకులు ఫిర్యాదు మేరకు జిఎల్ఆర్ "243"ని పరిశీలించడం జరిగింది.ఇకముందు ఈ స్థలంలో అనుమతులు నిరాకరించాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో, డిఇఓ అధికారులకు లేఖలు రాస్తమన్నారు.తిరుమలగిరి మండలం అధికారులు కూడా జిఎల్ఆర్ "243"పై ఓ కన్నేసి ఉంచాలి.సిఇవో మధుకర్ నాయక్ వివరణ: హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ నిన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఏడో వార్డులో పర్యటించిన విషయం విదితమే.కానీ బోర్డుకు అధికారికంగా సమాచారం లేదు.ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం స్థలం అయితే హైడ్రా కమీషనర్ రంగనాథన్ లేఖ రాస్తే అనుమతులు నిరాకరిస్తామని కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ పేర్కొన్నారు.

## సర్కారు నడపలేని సన్నాసికి

# ఎందుకంత అహంకారం

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. బాహుబలి లాంటి రాష్ట్రాన్ని బలిచేసి.. నంగనాచి మాటలా? ఢిల్లీకి పంపడానికి మూటలు ఉంటాయి కానీ హామీల అమలుకు, గ్యారెంటీల అమలుకు, ఉద్యోగులకు జీతాలకు, రిటైర్ అయినవారికి పెన్షన్లకు పైసలు లేవా? అసమర్థుడి పాలనలో.. ఆర్థిక రంగం అల్లకల్లోలం.. సర్కారు నడపలేని సన్నాసికి ఎందుకంత అహంకారం ప్రభుత్వం నడపడమంటే పైసలు పంచడం కాదు.. రాష్ట్ర సంపద పెంచడమని అన్నారు. లేనిది ఆదాయం కాదు.. నీ మెదడులో విషయం.స్టేచర్ లేకున్నా, పేమెంట్ కోటాలో పదవి దక్కడంతో కళ్లు నెత్తికెక్కాయి.

పదేళ్లు కష్టపడి చక్కదిద్దిన ఆర్థిక రంగాన్ని చిందరవందర చేశావు. తెలంగాణ చరిత్ర క్షమించని ఘోరమైన పాపం మూటగట్టుకున్నావు .ఒకటో నెల ఉద్యోగులకు జీతాలిస్తానని మభ్యపెట్టి ఆశా, అంగన్వాడీలకు ఒక్కో నెల జీతాలు ఆపుతున్నా అని నిస్సిగ్గుగా ప్రకటిస్తావా? ప్రజలకు గ్యారెంటీలే కాదు.. చివరికి ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేనని చేతులెత్తేస్తున్న తీరు చేతకానితనానికి నిదర్శనం . ఉద్యోగులు సహకరించడం లేదనడం.. వారిని దారుణంగా అవమానించడమే, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. పరిపాలన రాక పెంట కుప్ప చేసి.. ఉద్యోగాలు పనిచేస్తలేరని నిందలేస్తే సహించమని హెచ్చరించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588